# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

శుక్రవారం 13, జూన్ 2025 | 16 పేజీలు




## ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

16వ పేజీలో...





దురిశెట్టి అనుదీప్

ముజామ్మిల్ ఖాన్

# ఖమ్మం జిల్లా కలెక్టర్.. బదిలీ

## నూతన కలెక్టర్‌గా దురిశెట్టి అనుదీప్

2 లో..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త
ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న ఏ.కె.ముజామ్మిల్ ఖాన్‌ను గురువారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఆయన స్థానంలో హైద్రాబాద్ కలెక్టర్ గా పని చేస్తున్న దురిశెట్టి అనుదీప్ ను నియమించింది. ముజామ్మిల్ ఖాన్ 2024 జూన్ 16న ఖమ్మం కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. సుమారు ఏడాది కాలం పాటు బాధ్యతలు నిర్వర్తించి జిల్లా ప్రజల మెప్పు పొందారు. జిల్లాలో డిప్యూటీ సిఎం



8వ పేజీలో...

## బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించండి

- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:
బడి ఈడు బాలలందరూ బడిలోనే ఉండాలని బాల కార్మికులు గా ఎవరూ మిగిలిపోకూడదని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్

## కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలో సింగరేణి..

# తొలి అడుగు

- కీలక ఖనిజాల ఉత్పత్తికి ప్రముఖ జాతీయస్థాయి సంస్థతో ఒప్పందం
- ఒప్పంద పత్రాలపై ఇరు సంస్థల సంతకాలు
- సింగరేణి కీలక ఖనిజ రంగ విస్తరణలో ఇది తొలిఅడుగు: సీఎండీ



8వ పేజీలో...

కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:
సింగరేణి సంస్థ కీలక ఖనిజాల రంగంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో భువనేశ్వర్ లో గురువారం ప్రముఖ పరిశోధన సంస్థ సి ఎస్ ఐ ఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్) దాని అనుబంధ సంస్థ అయిన ఇన్నిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీతో ఒక ఉమ్మడి ప్రయోజన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి కీలక ఖనిజాల రంగంలోకి ప్రవేశించడానికి ఇది తొలిమెట్టుగా భావిస్తున్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో నీతి ఆయోగ్ సభ్యులు, డి ఆర్ డి ఓ మాజీ డైరెక్టర్ జనరల్, పద్మ భూషణ్ శ్రీ వీకే సారస్వత్ సమక్షంలో జరిగిన ఒప్పంద సమావేశంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్,

## ఇంత నిర్లక్ష్యమా..



- పొంచి ఉన్న పెను ప్రమాదం
- నేలపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు
- పట్టించుకోని అధికారులు



16వ పేజీలో...







# కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలో సింగరేణి తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి..)

సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కీలక ఖనిజాల రంగంలోకి కూడా అడుగు పెట్టాలని నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని తెలియజేశారు. సింగరేణి సంస్థ గనులలో, సింగరేణి ప్రాంతాల్లో ఉన్న వివిధ రకాల కీలక ఖనిజాల ఉనికి అన్వేషణ, ఉత్పత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సహకారం కోసం ఉమ్మడి భాగస్వామ్య పద్ధతిలో ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ తాను చేపట్టదలచిన కీలక ఖనిజాల ఉత్పత్తిపై ఇచ్చే సూచనలకు అనుగుణంగా సి ఎస్ ఐ ఆర్, మరియు దాని అనుబంధ సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ, భువనేశ్వర్ వారు పూర్తిస్థాయి సాంకేతిక సహకారాన్ని అందించనున్నారని, ఉత్పత్తి సమయంలో పూర్తి పర్యావరణహిత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని కూడా ఒప్పందంలో పొందుపరచడం జరిగిందన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ప్లై యాష్ లో కూడా వీటిని కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో సగటున 266.21 పీపీఎం స్థాయిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ ద్వారా నిర్ధారించారని తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ తన వద్ద లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నుండి కీలక ఖనిజాల ఉత్పత్తికి సంసిద్ధమైందని, ఇప్పటికే ఐఎంఎంటి ప్రాథమిక పరిశీలనలో ప్లై యాష్, బొగ్గు, సీన్ క్లేలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు నిర్ధారించబడిందని, కనుక దీని కొనసాగింపుగా ఐఎంఎంటితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి ప్రాంతంలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోజియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని, వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాక ఆస్ట్రేలియాతో కూడా కీలక ఖనిజాల ఉత్పత్తికి సంబంధించి అవగాహనకు వచ్చామని, దీనిలో కూడా ఐఎంఎంటి సేవలు వినియోగించే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశీయంగా కీలక ఖనిజాల ఉత్పత్తి రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా తన వంతుగా కొన్ని బ్లాకులను చేపట్టడానికి సర్వసన్నద్ధమై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి ఎస్ ఐ ఆర్ ఐఎంఎంటి డైరెక్టర్ రామానుజ్ నారాయణ్ మాట్లాడుతూ.. సింగరేణితో కుదిరిన ఈ ఒప్పందం ఒక గొప్ప లక్ష్య సాధనకు శ్రీకారం అని పేర్కొన్నారు. ఒప్పంద పత్రాలపై సి ఎస్ ఐ ఆర్ ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్ మరియు హైడ్రో ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుండి జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ బి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ బీడీ అండ్ ఎస్.పి వి.రామదాసు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్. వి. సూర్యనారాయణ, నైనీ జీఎం సుజయ్ మజుందార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాని లక్ష్యం

### వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా హాజరైన పొంగులేటి సుధాకర్ రెడ్డి




సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త

భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటమే లక్ష్యంగా 2047 సంవత్సరం నాటికి ప్రపంచ దేశాలు భారత్ తో పోటీపడేలా ఉండాలని సంకల్పంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారని బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. సత్తుపల్లి జై కన్వెన్షన్ హాల్లో గురువారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల ప్రభుత్వ పాలనపై వికసిత్ భారత్ సమ్మేళనాన్ని ప్రారంభించారు. అనంతరం పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపికి బిఆర్ అంబేద్కర్ పవిత్ర గ్రంథం అని ఆయన అన్నారు. నాడు బిఆర్ అంబేద్కర్ను 12సార్లు ఓడించిన కాంగ్రెస్ నేడు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేయడం విడ్డూరంగా ఉందని పొంగులేటి ఎద్దేవా చేశారు. భారతదేశాన్ని ప్రధాని మోడీఅన్ని రంగాల్లో అభివృద్ధి పదం వైపు నడిపిస్తుంటే కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పిచ్చి ప్రేలాపనలతో మాట్లాడుతున్నాడని సుధాకర్ రెడ్డి అన్నారు. 1200 మంది అమర వీరులు చనిపోయిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ట్రైం పాస్ పాలనగా నడుస్తుందని, స్కీములు లేని స్కాంములు పార్టీ కాంగ్రెస్ అని సుధాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రపంచ దేశాలు గర్వించేలాగా ప్రధాని మోడీ పాలన కొనసా గుతుందని దీనికి ఉదాహరణ ఇటీవల పాకిస్తాన్ పై సింధూర యుద్ధం విజయ కేతనం ఎగర వేశామని, ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి గుర్తు చేశారు. అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఎయిర్ ఇండియా ప్రమాదంలో చని పోయిన 250 మంది మృతుల కుటుంబాలకు పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఈసీ నెంబర్ ఇవి రమేష్, ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు,పా.ర్టీ కార్యవర్గ సభ్యులు కునంపూడి రవీంద్ర , పాలకొల్లు శ్రీనివాస్ ఆ పార్టీ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

## నల్గొండ జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి గా గోపనబోయిన రామలింగయ్య ఎన్నిక

హాలియా, ప్రభాత వార్త, జూన్ 12:

ఇటీవల హైదరాబాదులో జరిగిన మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో హాలియా పట్టణానికి చెందినగోపనబోయిన రామలింగయ్య ముదిరాజును మెపా నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసినట్లు మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రామలింగయ్య మాట్లాడుతూ విద్యా ఉద్యోగ సాధికారత కోసం కృషి చేస్తున్న మెపా కార్యక్రమాలు నచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతున్నానని, జాతి బిడ్డల శ్రేయస్సు కొరకు జిల్లాలో అందరితో కలిసికట్టుగా రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమాలు చేస్తానని అన్నారు. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రామలింగయ్య లాంటి ముదిరాజ్ మేధావులను కలుపుకొని మెపా రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని ముదిరాజు యువత మెపా లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## కంకణాలపల్లిలో అమ్మ మాట అంగన్వాడి బాట

జూన్ 12 ప్రభాతవార్త తిప్పర్తి



తిప్పర్తి మండలంలోని కంకణాల పల్లిలో అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట. కార్యక్రమాన్ని అంగన్వాడి సూపర్వైజర్ ప్రణతి. అంగన్వాడి టీచర్ సునంద లు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో తల్లులు కమిటీ సమ భావన సంఘాలు గ్రామ సమైక్య సంఘాలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు వారు మాట్లాడుతూ ఈనెల 10 నుండి 17 వరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఇందులో భాగంగానే గ్రామంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను బడిలో చేర్పించి వారి విద్యకు పునాదులు వేయాలన్నారు. అదే విధంగా గ్రామంలో బాలింతలు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని రక్తహీనత లోపం లేకుండా ఐరన్ సంబంధిత ప్రోటీన్లు పోషకాలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తల్లుల కమిటీ సభ్యులు బాలింతలు గర్భిణీ స్త్రీలు గ్రామస్తులుపాల్గొన్నారు

## ఖాజీ రామారంలో అమ్మ మాట అంగన్వాడి బాట"కార్యక్రమం

నల్గొండ రూరల్ మండలం జూన్ 12, ప్రభాతవార్త:



నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామ పంచాయతీలోని అంగన్వాడి సెంటర్లో గురువారం"అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యుగంధరా చారి హాజరై మాట్లాడుతూ..ఐదుసంవత్సరాలకు పిల్లలను అంగన్వాడికి పంపించాలని, విద్యకు తొలి అడుగు అంగన్వాడి కేంద్రం అని అన్నారు. బడి ఈడు పిల్లలను బళ్ళల్లో చేర్పించి వారికి విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బొల్లెద్దు పూయమ్మ, కోసం ఉపాధ్యాయ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షురాలుకు సన్మానం

**నిడమనూరు ప్రభాత వార్త జూన్ 12** నిడమనూరు మండలంలోని బిజెపి మండల పార్టీ నూతన అధ్యక్షురాలు పెందోటి. శిరీష ను గురువారం నల్లగొండలో జరిగిన బిజెపి పార్టీ కార్యాలయంలో కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ నిడమనూరు బిజెపి మండల అధ్యక్షురాలు ను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ బిజెపి ఇంచార్జ్ కంకణాల నివేదిత నల్లగొండ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా బూరుగు తిరుమలేష్ గౌడ్

కట్టంగూర్, జూన్ 12, ప్రభాతవార్త

కట్టంగూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు నూతన కమిటీకి తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ యాతాకుల అంజయ్యలు నియామక పత్రాన్ని అందజేశారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా మండలంలోని ఈదులూరుకు చెందిన బూర్గు తిరుమలేష్ గౌడ్ ఎన్నికగాక, ప్రధాన కార్యదర్శిగా కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన శ్రీపాదనంద కుమార్ ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా దెండె సైదులు (చెరువు అన్నారం), కార్యదర్శులుగా గోపని వెంకన్న గౌడ్ (రసూల్ గూడెం), కడమంచి వెంకటేశం (నారగూడెం), సహాయ కార్యదర్శిగా గాజుల బిక్షం (చెరువు అన్నారం), నిమ్మనగోటి యాదయ్య (దిగినవెల్లి), కోశాధికారిగా నిమ్మనగోటి సత్యానారాయణ (మునుకుంట్ల) ఎన్నికయ్యారు.

# గంజాయి అడ్డాలుగా పెరుగుతున్న శివారు ప్రాంతాలు...!

## పట్టించుకోని ఎక్సైజ్‌శాఖ...!
## అధికంగా పోలీస్‌స్టేషన్‌లోనే
## గంజాయి కేసులు నమోదు...!

వైరా,మే12,(ప్రభాతవార్త):

చదువుపై దృష్టి సారించాల్సిన యువత తప్పటడుగులు వేస్తూ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. విద్యార్థులు మద్యంతో పాటు గంజాయి మత్తులో తూలుతున్నారు. వైరా మండలంలో పలు ప్రాంతాల్లో గంజాయి గుప్పుమంటుంది. శివారు ప్రాంతాలు గంజాయి సరఫరాదారులు అడ్డాలుగా



రావడం లేదు. మద్యం మత్తులో ఇప్పటికే మునిగి తేలుతున్న యువత క్రమేపీ గంజాయి వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తూనత కొత్త

వాటర్ బాటిల్‌కి హోల్ చేసి గుంపులుగా కూర్చొని గంజాయి తాగుతూ మత్తులో తేలుతున్నారు. వైరా పరిధిలో స్థానికి అయ్యప్ప స్వామి టెంపుల్ ఎదురుగా గాను తోటలో, వైరా రిజర్వాయర్ హనుమాన్ టెంపుల్ వద్ద, సోమవారం చెరువు పామాయిల్ తోట సమీపంలో బ్రాహ్మణపల్లి కాల్వ, విద్యుత్‌శాఖ సబ్‌స్టేషన్ సమీప ప్రాంతంలో, ఇందిరమ్మ కాలనీ కాల్వ సమీపంలో ఇలా శివారు ప్రాంతాల్లో యువత గంజాయి మత్తులో తూగుతున్నారు. ఏది ఏమైనా గంజాయిపై అధికారులు చర్యలు తీసుకోవాలని యువతని సరైన దారిలో నడిపించే మార్గంలో చేయాలని స్థానికులు కోరుతున్నారు.






ఏర్పాటు చేసుకొని గంజాయి సేవిస్తూ మత్తులో తూలుతున్నారు. ఒక్కసారి గంజాయి మత్తుకు అలవాటుపడి అందులో నుంచి బయటపడలేక కొందరు ఏజెంట్లుగా మారుతున్నారు. మరికొందరు ఫేస్ గ్లో పెరుగుతుందనే అపోహతో గంజాయికి బానిసలుగా మారుతున్నారు. వైరా పట్టణ పరిధిలో ఇటీవల కాలంలో గంజాయి వినియోగం ఎక్కువైందనే చెప్పవచ్చు. యువత, విద్యార్థులు గంజాయి మత్తుకు బానిసగా మారుతున్నారు. ఇటీవల కాలంలో స్థానిక పోలీసులు ఒక కారుని నాలుగు కేజీల గంజాయిని పట్టుకొని కేసులు కూడా నమోదు చేశారు. అయినా కాని యువతలో ఎటువంటి మార్పు

మత్తుకు అలవాటు పడుతున్నట్లు తెలియవస్తుంది. గంజాయి విరివిగా దొరుకుతుండటంతో యువతలో వినియోగం కూడా పెరిగిపోయింది. ఎక్సైజ్‌శాఖ వారు గంజాయిపై ఏదో తూతూమంత్రంగా సోదాలు నిర్వహించి గ్రామాల్లో గంజాయిని పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారు. పూర్తిస్థాయిలో మెగా పెట్టి రవాణా చేసే వారిని అరికట్టించాలని స్థానికులు కోరుతున్నారు.

### శివారు ప్రాంతాలే అడ్డాలు...!

వైరా పట్టణ పరిధిలో శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలను అడ్డాలుగా ఏర్పాటు చేసుకొని గంజాయిని సింగరేట్లలో నింపుకొని

### గంజాయి విక్రయించే వారికి సేవించే వారికి ఎస్సై రామారావు హెచ్చరిక...!

గంజాయి విక్రయించే వారిపై సేవించే వారిపై నిఘా పెట్టాము. ఇప్పటికే కొంతమంది వివరాలు సేకరించి కొంతమందికి కౌన్సిలింగ్ ఇచ్చాము. త్వరలో చర్యలు తీసుకున్నాము. మరికొందరు అలానే ఉన్నారు. వారిని ఉపేక్షించేదే లేదు. గంజాయి రవాణా చేసే వారిపై గట్టిగా ఉంచాము. యువత తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించి పిల్లలు ఏం చేస్తున్నారని వారిపై దృష్టి పెట్టాలని కోరారు.

# పేద ప్రజలకు ఇళ్లు కట్టించాలని ప్రస్తావించింది కమ్యూనిస్టులే

కామేపల్లి, జూన్ 12 (ప్రభాత వార్త):

పేద ప్రజలకు ఇళ్లు కట్టిం చాలని మొదటిసారి అసెంబ్లీ లో ప్రస్తావించింది కమ్యూనిస్టు లేనని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరా వు,జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు ఏపూరి లతా దేవి, జిల్లా కమిటీ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, ఎర్రబాబు అన్నారు.కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో గురు వారం నిర్వహించిన సిపిఐ పా ర్టీ 18వ,మహాసభలో వారు పా ల్గొని ప్రసంగించారు.కార్మిక,కర్ష కుల హక్కుల కోసం పార్టీ ఎన లేని పోరాటాలు చేస్తుందన్నా రు.ప్రజల పక్షాన పోరాడేది క మ్యూనిస్టులే అన్నారు.ఎన్ని కల్లో గెలిచిన,ఓడిన నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది క మ్యూని స్టులేనని అన్నారు. దోపిడి,అసమానతకు గురవుతు న్న ఏజెన్సీ గ్రామాల ప్రజల జీవ న ప్రమాణా మార్పుకు నాంది పలికి ఆధునికత వైపు నడి పించింది ఎర్రజెండానే అన్నా రు.అసమానతలు లేని సమా జ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని,అన్యా యం, దోపిడి, అణిచివేత, ఉన్నంతకాలం ఎర్ర జెండా ఉంటుందని, స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న,సమ స్యలపై కమ్యూనిస్టు పార్టీ నాయకులు,కార్యకర్తలు పూర్తి అవగాహనతో ప్రజా సమస్య లపై నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనన్నారు.దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్య తిరేక




పాలన,కొనసాగిస్తుందని, ఆపరేషన్ కగారు పేరుతో,అ మాయక పేద ప్రజల ప్రాణాల నుబిజెపి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు,ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఐ సత్తా చాటు తుందని ధీమా వ్యక్తం చేశారు. సిపిఐ శ్రేణులు,కార్యకర్తలు, నాయకులు,ఎన్నికలకు సిద్ధం గా ఉండాలని పిలుపునిచ్చా రు.తాలుత తాళ్లగూడెం గ్రామంలో మండల మహాసభ సందర్భంగా సిపిఐ, జెండాను ఎగరవేశారు.ఈ మండల మ హాసభలో ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి శివ,కామే పల్లి మండల సిపిఐ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పుచ్చకాయ ల కృష్ణ యాదవ్,మండల నాయకులు పుచ్చకాయల వెంకటకృష్ణ,పుచ్చకాయల శ్రీను, పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు,శతకోటి సత్యనా రాయణ,సిరిపురపు ప్రభాకర్ రావు,బండి శ్రీను,అమరబో యిన తిరపయ్య,ఎస్ కె సలీం, అంబడపూడి జగ్గయ్య,పుచ్చ కాయల కోటయ్య,య ర్రబోయిన వెంకటస్వామి, వంకాయల పాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా పుచ్చకాయల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నిక: కామేపల్లి మండల సిపిఐ, కార్యదర్శిగా మండల పరిధి లోని తాళ్లగూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయ కులు పుచ్చకాయల వెంకటేశ్వ ర్లు ఐదవ సారి ఏకగ్రీవంగా ఎ న్నికయ్యారు.మండల మహాస భలో మండల పార్టీ ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.స హాయ కార్యదర్శిగా పుచ్చకా యల వెంకటకృష్ణ,నామ అ ప్పారావు, అమరబోయిన సాయి లను ఎన్నుకున్నారు. అదే విధంగా మండల కార్యవర్గ సభ్యులు,కౌన్సిల్ సభ్యులను మొత్తం 29 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది.ఈ సందర్భంగా మండల కార్యదర్శిగా ఎన్నికైన పుచ్చకాయల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి పట్టివేత



భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త):

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, కూనవరం రోడ్డు ఆర్టిఏ కార్యాలయం, గోదావరి బ్రిడ్జి ఎక్సైజ్ చెక్‌పోస్ట్ వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ బి.గణేష్, ఏఈఎస్ తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం ఎస్సై శ్రీహరి రావు, సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తరుణంలో రెండు ద్విచక్ర వాహనాల పైన తరలిస్తున్న ఎండు గంజాయి (4.274) కేజీలను (6) వ్యక్తుల పట్టుకోవడం జరిగింది. వీరి వద్ద మూడు సెల్ ఫోన్లు సీజ్ చేశారు. పట్టుబడిన వారిలో ముగ్గురు మైనర్లు పాల్వంచకు చెందినవారు కాగా ఆంధ్రప్రదేశ్లోని ఏలూరుకు చెందిన పసుపులేటి నాగ కుమార్ ,వంజరపు శ్రీనివాస్, ఆయనపల్లి అభిషేక్‌లను స్థానిక ఎక్సైజ్ స్టేషన్ భద్రాచలం నందు కేసు నమోదు నిమిత్తం తరలించినట్టు ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై శ్రీహరి రావు తెలిపారు. ఒడిస్సా లోని మల్కాన్గిరి నుంచి పాల్వంచకు, ఏపీలోని ఏలూరుకి పట్టుబడిన గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం మేరకు వీరిని పట్టుకున్నట్లు తెలిపారు.ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ కరీం, బాలు కానిస్టేబుల్స్ సుధీర్, వెంకటేష్, విజయ్ కుమార్, హరీష్, వీరబాబు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడలో ఘోర రోడ్డు ప్రమాదం
### -స్కూటీనీ ఢీకొన్న లారీ...వృద్ధుడు దుర్మరణం
### -20 మీటర్ల మేర మృతదేహాన్ని ఈడ్చుకెళ్లిన లారీ

సారపాక, జూన్ 13, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని పారిశ్రామిక వాడ సారపాకలో గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకోగా ఓ వృద్ధుడు(ఐటీసీ విశ్రాంత ఉద్యోగి) దుర్మరణం పాలైన సంఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సారపాక మసీద్ రోడ్లో నివాసముంటున్న గంగుల రాజేశ్వరరావు(65) ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారంలో రా మెటీరియల్ విభాగంలో గతంలో మేనేజర్గా పనిచేసి పదవీవిరమణ చేశాక సారపాక మసీద్ రోడ్లో ఇల్లు కొనుక్కుని 20 ఏళ్లగా జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం స్కూటీపై సారపాక సెంటర్ నుంచి ఇంటికి వెళుతున్న క్రమంలో భద్రాచలం వైపు నుంచి వస్తున్న లారీ ఆర్చ్ వద్ద ఢీకొట్టి 20 మీటర్ల మేర వేగంతో ఈడ్చుకెళ్లింది. ఈ సంఘటనలో రాజేశ్వరరావు శరీర భాగాలు ఛిద్రమై చెల్లాచెదురుగా పడటంతో పాటు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఆయన స్కూటీ సైతం నుజ్జ యింది. దీంతో లారీడ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ఈ ప్రమాద సమాచారం అందుకున్న ఎస్సై రాజేష్ హుటాహుటీన అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్కు క్లియర్ చేశారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అటవీ శాఖ అధికారుల విధులను అడ్డగించిన వారుపై రిమాండ్ విధింపు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త):



గడ్డోరిగట్టు గ్రామస్తులు బుధవారం పర్ణశాల సౌత్ బీట్ నందు ట్రెంచ్‌ను పూడ్చేసి, అటవీ అధికారుల విధులను అడ్డుకుని చెట్లను నరికి వేసి, తప్పుడు ఆర్వోఎఫ్ఆర్ క్లెయిమ్స్‌ను చూపిస్తూ ప్లాంటేషన్ ధ్వంసం చేసిన కేసులో ఆరుగురిపై భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయస్థానం రిమాండ్ విధించిందని జిల్లా అటవీ శాఖాధికారి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కాక సమ్మయ్య, మట్టా నరసింహారావు, మట్టా రాధ, పాయం భద్రమ్మ, మిడియం ముత్యాలక్క, గొంది కమలపై కేసు నమోదు చేయగా కాక సమ్మయ్యకు న్యాయస్థానం 7 రోజుల రిమాండ్ విధించడం జరిగిందని, గొంది కమలకు రూ.20వేల స్వంత పూచికత్తుపై విడుదల చేయడం జరిగిందన్నారు. ఆర్వోఎఫ్ఆర్ హక్కు పత్రాలు లేకుండా చెట్లను నరికివేయడం, అటవీ సంపదను ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరమని, అతిక్రమించిన వారు శిక్షార్హులు తెలియజేశారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

**-ఎంపీడీఓ నారాయణ**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం మండలంలోని జగదీష్ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం బడిబాటలో భాగంగా తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయులు సమావేశము, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందచేయుటకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ రావు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని అభివృద్ధిలోకి



వస్తే వారి కుటుంబాల యొక్క జీవనస్థితి మెరుగుపడుతుందని విద్యను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి టీ.రమ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విద్యార్థులు అందరినీ క్రమశిక్షణ కలిగిన ఉత్తమ వ్యక్తులుగా సమాజానికి అందించాలని కోరారు. తల్లిదండ్రులు ప్రతినెల పీటీఎం సమావేశాలకు హాజరుకావాలని, వారి చిన్నారుల యొక్క అభివృద్ధిని గమనించాలని కోరారు. మన అవాస ప్రాంతంలో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ బడులలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ, ఎంఈవోల చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వాష్ ఐ టి సి కోఆర్డినేటర్ రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

టిబి ముక్త్ భారత్ క్యాంపెన్ లో భాగంగా గురువారం దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలో గల లక్ష్మీనగరం గ్రామంలో టిబి ముక్త్ భారత్, సెక్యూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.రుక్మాకర్‌రెడ్డి మాట్లాడుతూ ... క్షయ వ్యాధి లక్షణాలైన రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్ల చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్ కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్స్ రే పరీక్ష



ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని మరియు క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడుతున్న అంత కాలం నెల నెల రూ.1000 పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి అనుమానితులకు 33 ఎక్స్ రే పరీక్ష చేసి వారి వద్ద నుండి 22 తెమడ శాంపిల్స్ సేకరించడం జరిగింది. అలాగే ఈ క్యాంపు లో షుగర్.బీపీ. కామెర్లు. బ్రీ పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ క్యాంపులో ఎస్‌టీఎస్ యం.రాజు, టి.బి నోడల్ పర్సన్ సాగర్, హెల్త్ అసిస్టెంట్స్ గంగాధర్, ధర్మారావు, నరసింహారావు, చలపతి, ఏఎన్ఎం దుర్గాదేవి, కవిత, అలెర్ట్ ఇండియా ఎన్‌జీవో, వెంకటేశ్వర రావు, ఆశాలు, సెక్యూర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మ మాట అంగనవాడి బాట

**సారపాక, ప్రభాతవార్త :**



బూర్గంపాడు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా అమ్మ మాట అంగనవాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ రేవతి, సూపర్వైజర్ సక్కుబాయి, ఏఎన్ఎం జయలక్ష్మి, మమత ఎన్జీవో అనిల్ హాజరయ్యారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ మంత్రి సూచనల మేరకు ఎగ్ బిర్యానీ ప్రారంభోత్సవంతో ప్రీస్కూల్ పిల్లలకి వండి పెట్టారు. అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ రేవతి మాట్లాడుతూ... మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ చదువుకొని వచ్చే సంవత్సరం స్కూల్ కి వెళ్లే పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రంలో విద్యాబుద్ధులు నేర్పిస్తారని, భవిష్యత్తుకు పునాది వేస్తారని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ అరుణ, వెంకటరమణ, కృష్ణవేణి, అనసూయ, ఝాన్సీ, భారతి, సులోచన, హేమలత, హెల్పర్స్ ఐజిడి భరత్ కుమార్, అభిషేక్ వారి సభ్యులు పాల్గొన్నారు.



# మ్యూజియంలో గిరిజన వంటకాలను అనూహ్య ఆదరణ

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

=భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించడానికి పర్యాటకులతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని వయసులో ఉన్న ప్రజలు మ్యూజియంని తనివి తీరా దర్శించుకోవడమే కాక గిరిజన వంటకాలను ఇష్టపూర్వకంగా అందరూ కలిసి ఆస్వాదిస్తున్నట్లు ఐటీడీఏ యూనిట్ అధికారుల ఫీడ్ బ్యాక్ రిపోర్టు ద్వారా తెలుసుకోవడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం సాయంత్రం మ్యూజియం సందర్శనతో పాటు ప్రాంగణంలో వివిధ రకాల గిరిజన వంటల స్టాల్స్ ను సందర్శకులు వివిధ రకాల ఆహార పదార్థాలు కొనుగోలు చేసి సంతోషంగా ఆస్వాదిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం



నుండి పాఠశాలలు ప్రారంభమైన, చిన్నారులతోపాటు మ్యూజియం యొక్క సందర్శకుల సంఖ్య మాత్రం తగ్గలేదని అన్నారు. మ్యూజియమును సందర్శించే పర్యాటకులు తప్పనిసరిగా సేంద్రీయ వంటకాలతో కల్తీ లేని పుష్టికరమైన గిరిజన వంటకాలను అందించడానికి స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో ఆదివాసి సాంప్రదాయ వంటకాలు, డ్రాగన్ ఫ్రూట్, ఆదివాసి బొమ్మలు, ఓనమాలు మిల్లెట్ హబ్ మరియు ఆదివాసి సత్యం సమోసా పాయింట్, దమ్మక్క, ముత్యాలమ్మ జాయింట్ లయాబిలిటీ గ్రూపు మహిళలు తయారు చేసే ఇప్ప పువ్వు, రాగి, లడ్డూలు, మామిడికాయ, కరివేపాకు, మునగ ఆకు కారంపొడి పర్యాటకులు వివిధ తినుబండారాలు కొనుగోలు చేసి వాటి యొక్క రుచిని ఆస్వాదిస్తున్నారని అన్నారు. స్టాల్స్ నిర్వాహకులు స్టాల్స్ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యాటకులు కొనుగోలు చేసే తినుబండారాలను సరసమైన ధరలకు అమ్మకాలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, స్టాల్ ఆర్గనైజర్లు రాజేందర్, భూలక్ష్మి, సుధారాణి, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# రామయ్య సేవలో ఏపీ హై కోర్టు న్యాయమూర్తి గోపాలకృష్ణరావు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి గోపాలకృష్ణరావు దర్శించుకున్నారు. భద్రాచలం చేరుకున్న ఈయనకు ప్రథమ శ్రేణి న్యాయస్థానం భద్రాచలం న్యాయమూర్తి శివనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అదేవిధంగా దేవస్థానం ఆవరణం చేరుకున్న న్యాయమూర్తికు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# పది పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలంలో నన్నపనేని పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త ఆచంటి సీతారాములు నగదు బహుమతి అందజేశారు. ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున నగదు బహుమతిని అందించారు. నన్నపనేని పాఠశాలలో చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించిన ఆచంటి సీతారాములు ప్రతి ఏడాది ఈ పాఠశాల లో చదివి ప్రథమ ద్వితీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తుంటారని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో వసుద ఫౌండేషన్ తరుపున వేగేశ్న శ్రీనివాసరాజు, దాట్ల శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల బ్యాగ్‌లు, వాటర్, బాటిల్స్, నోట్‌బుక్స్ పంపిణీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



నూతన విద్యా సంవత్రం ప్రారంభం సందర్భంగా ఎంపీపీఎస్ జడ్.వీరభద్రాపురంలోని 30 మంది విద్యార్థులకు ఎంపీడీవోకార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్టు సాయిబాబా గురువారం 30 బ్యాగ్‌లు, వాటర్ బాటిల్స్ తన స్వంత ఖర్చుతో వితరణ చేశారు. అదేవిధంగా పాఠశాల హెచ్‌ఎం మంగవేణి నోట్‌బుక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబాను ఎంఈవో సమ్మయ్య శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సమ్మయ్య, ప్రభాకర్, రామకృష్ణ, ముద్దరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఎంఎస్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఆందోళనకు సిద్ధం

**- బొగ్గు పరిశ్రమ అభివృద్ధి, కార్మిక వర్గం శ్రేయస్సు లక్ష్యంగా**

**- ఏబీకేఎంఎస్ పదాధికారుల సమావేశంలో నిర్ణయం**

**- బిలాస్పూర్‌లో జరిగిన నిర్ణయాలను అమలు**

కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:

బీఎంఎస్ ఆధ్వర్యంలో జూలై 1వ తేదీ నుంచి దేశ వ్యాప్తంగా వివిధ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. ముఖ్యంగా కోలిండియా, సింగరేణిలో ఉత్పత్తి పేరుతో కాంట్రాక్టుల ఆధారిత విధానం విపరీతంగా పెరిగిందని, ఇది కేవలం కార్మికుల భవిష్యత్తుకే కాకుండా సంస్థ దేశ భవిష్యత్తుకు హానికరం అని నేతలు అభిప్రాయపడ్డారు. కోలిండియాలో కేవలం 80 శాతం కాంట్రాక్టు కార్మికులపై ఆధారపడి ఉందని, సింగరేణిలోఈ పరిస్థితి మరింత తీవ్రమైందని, కేవలం పది శాతం ఉత్పత్తి మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులచే జరుగుతుందని ఈ సందర్భంలో ఈఎంఎస్ నేత లక్ష్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమావేశానికి సంబంధించిన వివరాలను ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్



వెల్లడించారు. జూలై 1 నుంచి 10వ తేదీ వరకు పిట్ మీటింగ్‌లు, గేట్ మీటింగ్‌ల ద్వారా కార్మికులకు అవగాహన కల్పించడం, 14న జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా, 15నుంచి 25వ తేదీ వరకు జన సంపర్క అభియాన్, ఉంటుందని తీర్మానించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సురేంద్రకుమార్ పాండే, బొగ్గు పరిశ్రమల ఇంచార్జి, జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుజిత్‌సింగ్‌లు పాల్గొని పలు విషయాలను వెల్లడించారని ఆయన వివరించారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మమాట అంగన్‌వాడీ బాట ర్యాలీలు

కొత్తగూడెం టౌన్, జూన్ 12 - ప్రభాతవార్త:



కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టు న్యూ గొల్లగూడెం సెక్టార్ పరిధిలో ఉన్న రైటర్‌బస్తీ, గొల్లగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా అక్షరాభ్యాసం చేసి అంగన్‌వాడీలో జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాల గురించి వివరించారు. అంగన్‌వాడీలో పిల్లలకు ఎగ్ బిర్యాని వండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో పద్మశ్రీ, సూపర్‌వైజర్ సరోజిని, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

# పనులను అడ్డుకున్న వ్యాపారులు

కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:



కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని రైతు బజార్ ఏరియాలో సింగరేణి స్థలంలో అనుమతి లేకుండా వ్యాపారస్తులు కూరగాయల దుకాణాల కోసం అక్రమం గా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా పనులు మొదలుపెట్టే ప్రదేశంలో ఈ స్థలము సింగరేణిది అనే బోర్డు పెట్టడానికి ఎస్టేట్ మరియు సెక్యూరిటీ సిబ్బంధి వెళ్లగా బోర్డు పెట్టకుండా వ్యాపారస్తులు అడ్డుకొన్నారు. ఈ సంధర్భం గా ఎస్టేట్ సిబ్బంది వ్యాపారస్తులతో సింగరేణి స్థలములలో ఎస్టేట్ అధికారుల అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే నిర్మాణ పనులు మొదలుపెట్టాలని తెలిపినారు. ఈ కార్యక్రమం లో ఎస్టేట్స్ అధికారులు మోహన్ రావు, శ్రీనివాస్, మరియు ఎస్ పిసి జూనియర్ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి, జమేదార్ భాస్కర్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కు మోదీ ప్రభుత్వం అంకితం

**- ఇది నవ భారతం... దీనిని ప్రపంచం విశ్వసిస్తోంది**

**- విలేఖరుల సమావేశంలో బీజేపీ జాతీయ నాయకులు పేరాల శేఖర్‌రావు**

కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:

వికసిత్ భారత్‌కు మోదీ ప్రభుత్వం అంకితం అని, 11 ఏళ్లుగా సేవా కల్పవం తీసుకుందని, సుపరిపాలన సంస్కృతి, భద్రతకు మొదటి ప్రాధాన్యం ఇచ్చిందని, ఇది నవభారతం, దీనిని ప్రపంచం విశ్వసిస్తోందని బీజేపీ మాజీ జాతీయ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ పేరాల శేఖర్‌రావు అన్నారు. గురువారం ఎంజీరోడ్‌లోని ఓ హోటల్‌లో బీజేపీ తెలంగాణ స్పోక్స్ పర్సన్ పోరెడ్డి కిషోర్‌రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ అమృత్ కాలంలో సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికై కొత్త ప్రయాణం ప్రారంభమైందని, ప్రజా సంక్షేమం, ప్రజల జీవన సౌలభ్యంతో పాటు ప్రపంచంలో దేశ ప్రతిష్టను ఇనుమడింపజేయాలన్న భావన మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ పథకానికి కేంద్ర బిందువుగా ఉంటోందని అన్నారు. గత 11 ఏళ్లలో ప్రధాని మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం



సరిహద్దులను సురక్షితంగా ఉంచిందని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను, వైమానిక స్థావరాలను కూల్చివేసిన మోడీ నేతృత్వంలోని నవ భారతం కేవలం శాంతి గురించి మాట్లాడి సరిపెట్టదని, శత్రువు గడ్డపై అడుగుపెట్టి ప్రవేశించి ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తుందని నిరూపించిందని అనార్నరు. సరిహద్దుల్లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయుల భద్రతకు మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రుజువుచేసిందని, రష్యా, ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఆపరేషన్ గంగా, ఆఫ్ఘనిస్తాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకున్న సమయంలో ఆపరేషన్ దేవి శక్తి, కోవిడ్‌లో వందే భారత్ మిషన్ ద్వారామోడీ ప్రభుత్వం లక్షలాది భారతీయులను విదేశాల నుంచి సురక్షితంగా తీసుకొచ్చిందన్నారు.

# కట్టువాగు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 ః

మణుగూరు పట్టణంలోకి వరదరాకుండా రూ.83.40లక్షల అంచనావ్యయంతో కట్టువాగు, మొట్లవాగు పూడికతీత పనులు ప్రారంభించినట్లు, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలో కట్టువాగు పూడికతీత పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనులు వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు వచ్చే అవకాశమున్నందున పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ బి.రమేష్‌బాబు, ఏఈఈ సక్రూ, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఘనంగా జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలు

సారపాక ,జూన్ 13,ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు సర్దార్ జలగం వెంగళరావు 26వ వర్ధంతి సందర్భంగా గురువారం సారపాక ప్రధాన కూడలి లో జలగం వెంగళ రావు విగ్రహానికి పినపాక నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, బూర్గంపహాడ్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి లు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేటీపీస్, నవభారత్, ఎన్.ఎం.డి.సి, భద్రాచలం పేపర్ బోర్డ్స్, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ వంటి ఎన్నో సంస్థలను నిర్మించి పారిశ్రామికీకరణ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన మహనీయులు. అదేవిధంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడం కోసం ఎన్నో చెక్ డ్యాములు, కిన్నెరసాని, తాళి పేరు వంటి ప్రాజెక్టులు నిర్మించి ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఎంతో అభివృద్ధి చేసిన ఘననీయుడు సర్దార్ జలగం వెంగళరావు అని వారి సేవలను కొనియాడారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

నూతన విద్యా సంవత్సరం 2025 2026 కాలానికి జూన్ 12 వ తేదీ రోజు పాఠశాలలు ప్రారంభ సమయం లో దుమ్ముగూడెం జిలా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్ పేరెంట్స్ సమావేశం ఏవీ హెచ్ఎం రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తల్లికి వందనం కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తమ,తమ తల్లుల యొక్క కాళ్ళు మొక్కి ఆశీర్వాదం తీసుకొంటూ, వారి ఆశీస్సులు పొందారు. నూతన విద్యా సంవత్సరంలో పాఠశాల ప్రారంభ సమయంలోనే ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, విద్యార్థిని, విద్యార్థులకు అందించారు. పాఠశాలలో విద్యార్థుల శాతం పెంచుటకు ఈ నెల 3 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు బడి బాట కార్యక్రమం నిర్వహించిన టీచర్లు ప్రతి గ్రామంలో విద్యార్థుల ఇళ్ళకి వెళ్ళి దుమ్ముగూడెం పాఠశాలలో ఉన్న వసతులు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, తల్లిదండ్రులు తెలియ చేస్తూ, పాఠశాలలో ఉచిత విద్యా బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ,ఉచిత స్కూల్ యూనిఫామ్, మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు లతో, మంచి వాతావరణం లో విద్యా బోధన,క్రమ శిక్షణ పద్ధతిలో డ్రిల్, గేమ్స్, ఆరోగ్య పద్ధతులు నిర్వహించడం,మధ్యాహ్నం భోజన పథకం ద్వారా మంచి నాణ్యమైన భోజనం,మంచి ఉత్తమ ఫలితాలు సాధించడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరాలు తెలియచేసి, తమ పిల్లలను దుమ్ముగూడెం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించాలని కోరారు. ఇదే పాఠశాలలో పీడీ మేడం పని చేస్తూ వారి అబ్బాయిని 10 వ తరగతి లో చేర్పించడంతో పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ పూజారి రమణమ్మ, గ్రామ పెద్దలు కొత్తూరి, సీతారామారావు, షేక్, హుస్సేన్ అహ్మద్, పాఠశాల సిబ్బంది కోటేశ్వరీ, ప్రసన్న, నర్మదా, సరస్వతి, చైతన్య, శాస్త్రి , రమేష్, శ్రీను, రామకృష్ణ, సత్యం బాబు, మైఖేల్ , పిల్లలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల వసతి గృహాల్లో దోమల మందు పిచికారి చేయించిన వైద్యాధికారులు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 12,(ప్రభాతవార్త):**

విద్యార్థిని విద్యార్థులు.మలేరియా,డెంగ్యూ వంటి జ్వరాల బారిన పడకుండా ఆరోగ్య జాగ్రత్తలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక ఆధ్వర్యంలో సిబ్బందితో దోమల మందును పిచికారి చేయించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల,సాంఘిక సంక్షేమ పాఠశాల,కస్తూర్బా గాంధీ పాఠశాల,మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలా వసతి గృహాల్లో... వైద్య ఆరోగ్యశాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మలేరియా అసిస్టెంట్ వైద్యాధికారి కుమారస్వామి పర్యవేక్షణలో ఇండోర్ రెసిడ్యువల్ (స్ప్రే(అల్ఫాసైపర్‌మెత్రిన్ రసాయన దోమల మందు)చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ కుమారస్వామి, హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, హెల్త్ అసిస్టెంట్



రామదాసు, కోటేశ్వరరావు, పాఠశాలల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మహానేతకు అవమానం...

## - వర్ధంతి వేడుకలు చెయ్యని మండల కాంగ్రెస్ నాయకులు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

దివంగత ముఖ్యమంత్రి కీర్తిశేషులు జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలు నిర్వహించకపోవడంతో బోసి బోయిన వెంగళరావు విగ్రహము దామరచర్ల జాతీయ రహదారి వెంట దర్శనమిస్తుంది . జూన్ 12న ఉమ్మడి రాష్ట్ర ఆరో ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలందించిన కీర్తిశేషులు జలగం వెంగళరావు వర్ధంతి వేడుకలను గురువారం జరపకుండా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్చిపోవడం దురదృష్టకరము ఆయన.... ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఏజెన్సీ గిరిజన మండ లాల అభివృద్ధి కోసం ఎంతో కృషిచేసి అన్నదాత ముఖములో ఆనందం



నింపే అందుకు అప్పట్లో లక్షల రూపాయలు ఖర్చు చేసి బెంగల్ రావు సాగర్ ప్రాజెక్టును నిర్మించి మూడు వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించి న మహానే త వర్ధంతి వేడుకలకు నోసుకో పోవడం బాధాకరం ప్రాజెక్ట్ గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రాజెక్ట్ అలుగు కొట్టుకుపోయి గత టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో వెంగళరావు తనయుడు జలగం ప్రసాదరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఢిల్లీ ఎస్టీ కమిషనర్ హుస్సేన్ ను కలిసి ప్రాజెక్టు వద్దకు ఆహ్వానించి ప్రాజెక్టును స్వయంగా సందర్శించి 33 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించి వారం రోజుల క్రితం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ప్రాజెక్ట్ అలుగు పనులను పున ప్రారంభం చేసి ప్రారంభించి మరోసారి అన్నదాత ముఖంలో ఆనందం నింపే అందుకు సొరవ తీసుకున్న జలగం ప్రసాదరావు తండ్రి కీర్తిశేషులు అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జలగం వెంగళరావు కు ఇదే నా మనం ఇచ్చే గౌరవము అని మండల ప్రజలు ముక్కు న వేలేసుకుంటున్నారు .

# మండల వ్యాప్తంగా మోగిన బడి గంటలు

## - మొదటి రోజే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

## - మామిడి తోరణాలు కట్టి విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

## - ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



వేసవి సెలవులు వ ు గి య ు ్ డ ం తో గురువారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలో బడి గంటలు మోగాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అలాగే అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను ఆకర్షించే విధంగా పాఠశాలకు మామిడి తోరణాలు కట్టి, విద్యార్థులను ఘనంగా స్వాగతం పలికారు. వేసవి సెలవుల్లో ఆడి పాడిన విద్యార్థులు తిరిగి పాఠశాలలకు పయనమయ్యారు. పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు మొదటి రోజే చంద్రగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం డి వాజిద్ ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ



పాఠశాలలో విద్యా బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే 2024 25 విద్యా సంవత్సరంలో పదోతరగతి ఫలితాలు అద్భుతంగా వచ్చాయన్నారు. మండలంలోనే ప్రథమ స్థానంలో చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలిచిందన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్, అందజేయడంతో పాటు డ్రింకింగ్ వాటర్ సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. అలాగే విద్యతోపాటు నేషనల్ స్కాలర్షిప్ కోసం విద్యార్థులకు ఎన్ఎంఎస్ లో ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలు ఆడుకునేందుకు విశాలవంతమైన ప్లేగ్రౌండ్, విద్యతోపాటు ఆటల పోటీలు కల్చరల్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని. అదే ప్రభుత్వ పాఠశాలలో రూపాయి ఖర్చు లేకుండా విద్యాబోధన నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో ఘనంగా అమ్మ మాట అంగన్వాడి బాట..

## - హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట...

**సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త :**

సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని జలగం నగర్ లోని అంగన్వాడి భవనంలో గురువారం అమ్మ మాట అంగనవాడి బడి అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఈనెల 10 నుంచి 17వ తేదీ వరకు ఈ కార్యక్రమాల్ని అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయటంతో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని జహీర్ ఉన్నిసా బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద హాజరై ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తున్న బలవర్ధకమైన పోషక పదార్థాలను తల్లులకు పిల్లలకు సక్రమంగా అందించాలని ఐసిడిఎస్ టీచర్లను కోరారు. మూడు



సంవత్సరాల్ నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో తల్లులు చేర్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా 20 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం చేయించి, అనంతరం చిన్నారులకు యూనిఫాం లు పలక బలపాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు డిసిసిబి డైరెక్టర్ చెల్లగొల్ల కృష్ణయ్య సూపర్వైజర్లు గంగాజలం, సుజాత, మహాలక్ష్మి, అంగన్వాడి సిబ్బంది తదితరులతోపాటు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు పింగళి సామేలు కమలపాషా తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.





# చందా సతీష్ అంతిమయాత్రలో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 12 – ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు చందా సతీష్ కుమార్ బుధవారం సాయంత్రం హార్ట్ ఎటాక్ తో మరణించారు. గురువారం మండలం పరిధి నారాయణపురం గ్రామంలోని సతీష్ స్వగృహంలో మృతదేహానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, ఖమ్మం జిల్లా డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. నారాయణపురం గ్రామంలోని ఇంటి వద్ద నుండి దహన వేదిక వరకు జరిగిన అంతిమయాత్రలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ తండ్రి చందా వెంకటేశ్వరరావు, సోదరులు చందా మోహన్, చందా రమేష్, సతీమణి చందా వాసుకి , లతో పాటు కుటుంబ సభ్యులను కొత్వాల పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. కొత్వాలతో పాటు డీసీసీబీ డైరెక్టర్ నిర్మల పుల్లారావు, అశ్వరావుపేట సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ,గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతన్నలకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలి

## - అఖిల భారత రైతు కూలీ సంఘం

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 12(ప్రభాతవార్త):**



రైతన్నలకు నాణ్యమైన విత్తనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు ఎస్కే ఉమర్ కోరారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో రైతులతో కలిసి వినతి పత్రాన్ని తహశీల్దార్ పుల్లారావు కు గురువారం ఇచ్చారు.వ్యవసాయమే జీవనాధారంగా చేసుకొని ఆరుగాలం శ్రమించే రైతులకు కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఇతరత్రా పంట మందులను వ్యాపారులు అంటగట్టే సంఘటనలు ఎక్కడో ఒక చోట వెలుగు చుస్తూన్నాయని.కల్తీ విత్తనాలు,ఎరువులు,మందులు వాడటం వలన పంటల్లో మొలక శాతం రాకపోవడం.పంట ఎదుగుదల లేకపోవడం.పైరుకు ఆశించిన పురుగులు నశించకపోవడం వంటి పరిణామాలతో ఆశించిన సరైన పంటదిగుబడులు రాక... నష్టాలు పాలై అధిక పెట్టుబడులు భారంతో రైతులు అప్పులు ఊబిలోపడి ఆత్మహత్యలు చేసుకునే దౌర్భాగ్య పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు.అన్నదాతల క్షేమం కోరి...ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.పంటలకు బీమా కల్పించి.గిట్టుబాటు ధర కల్పించాలని.బ్యాంకర్లు వ్యవసాయంకు సకాలంలో రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కల్తీ విత్తనాలు ఎరువులు మందుల క్రయవిక్రయాలను అరికట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు మారుతి రాఘవులు,కేసరి రామారావు.గద్దం సంగీతరావు,కే ధర్మరాజు,పొట్ట వెంకటేశ్వర్లు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అంటించాలి

## - మూడోసారి మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు

## - సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల





బోనకల్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పూర్తి చేయాలనుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అంటించాలని సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధికారులను కోరారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికను రహస్యంగా చేయాల్సిన అవసరం ఏందన్నారు. ఎవరైతే నిజమైన అర్హత కలిగి ఉన్నారో వారిని అధికారులు లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లయితే వారి జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంటించాల్సిన అవసరం ఉందన్నారు. అలా అంటించడం వలన మొదటి లిస్టులో ఎవరికి ఇల్లు రెండవ లిస్టులో ఎవరికి వస్తుందో అసలు వస్తుందో రాదో అనే విషయాలు తేటతెల్లమవుతాయన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే ఈ నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు దక్కాల్సిందేనన్నారు. జూన్ 2న రాజావ్ యువ వికాసం అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని మరలా దాన్ని వాయిదా వేయటంలో ఆంతర్యమేంటో తెలియ చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందన్నారు. పది సంవత్సరాల కాలంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ దేని అన్నారు. కెసిఆర్ తెచ్చిన అప్పుల కారణంగా రాష్ట్రంలో కొంత లోటు బడ్జెట్ ఉన్న మాట వాస్తవమేనని ఆ సాకుతో సంక్షేమ పథకాలు అమలు చేయటంలో ఆలస్యం వహించడం తగదు అన్నారు. మండలంలో నిర్మించదలచిన ఇందిరా డైరీ, ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ ఎప్పుడు నిర్మిస్తారో తెలియ చెప్పాలన్నారు. రాష్ట్రానికి కనీసం 1000 కోట్లు కూడా కేటాయించని కేంద్ర ప్రభుత్వం గురించి మాట్లాడుకోవడం సమయం వృధా అన్నారు. బిజెపి నాయకులకు తెలంగాణ రాష్ట్ర మీద ఆవగింజంతైన ప్రేమ లేదన్నారు. వారికి చీము నెత్తురు ఉంటే మోడీ దగ్గరకు వెళ్లి తెలంగాణ రాష్ట్రానికి పదివేల కోట్ల రూపాయలకు తగ్గకుండా నిధులు తీసుకురావాలన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామం నుండి రాపల్లికి మధ్యలో రోడ్డు కొరకు రెండు గ్రామాల ప్రజలు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న కొత్త కొత్త రోడ్లకు శంకుస్థాపనలు చేస్తున్నారు కానీ ఆ రెండు గ్రామాలను కలిపే రోడ్డు మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకుల సీత కన్ను కారణంగా ముందుకు సాగటం లేదన్నారు. మండలంలోని ప్రజల ఎదుర్కొనే సమస్యలపై రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. బుధవారం జరిగిన 17వ మండల మహాసభలో ఆయనను తిరిగి మూడోసారి మండల కార్యదర్శిగా ఎన్నుకున్న సిపిఐ సభ్యులకు, జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జెక్కుల రామారావు, మండల కౌన్సిల్ సభ్యులు కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు తదితరులు ఉన్నారు.




# విద్యారంగ సమస్యల పరిష్కరించాలి: టియస్ యుటియఫ్

బోనకల్, ప్రభాతవార్త :



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారంనాడు టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బోనకల్ మండల విద్యాశాఖ అధికారి దామాల. పుల్లయ్య కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ వర్క్ అడ్జస్ట్మెంట్ లో 50 మంది విద్యార్థులు దాటిన పాఠశాలలకు తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని, ప్రతి పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చూడాలని, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు సిసియల్స్ మంజూరు చేయాలని , అమ్మ ఆదర్శ పాఠశాల వర్క్స్ పూర్తయిన పాఠశాలలకు రావలసిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, మే నెలలో ఐదు రోజులు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఈయల్స్ మంజూరు చేయాలని, పాఠశాలలకు ఇంకను రావలసిన టెస్ట్ బుక్స్ ను సకాలంలో ఇవ్వాలని, 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు శాలరీలు ఇవ్వాలని, ఎఫ్ యల్ యన్ విధులు నిర్వహిస్తున్నఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల స్థానంలో స్కూల్ అసిస్టెంట్ అదనంగా కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు పి. గోపాల్ రావు, ప్రశాంత్, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, జిల్లా నాయకులు సద్దా బాబు, కోశాధికారి జల్లా కోటయ్య, పి నరసింహారావు ,కే .నిర్మల, బి. సౌభాగ్యలక్ష్మి, కే .సురేష్, ఉయ్యాల .రామారావు, ఎన్ వెంకటేశ్వర్లు, సిహెచ్ కోటేశ్వరరావు, నరేంద్ర సింహ, రాణి తదితరులు ఉన్నారు.

# తక్షణమే కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టండి

## - మున్సిపాలిటీలో పరిశీలించి ఆదేశాలు ఇచ్చిన అదనపు కలెక్టర్ శ్రీజ

మధిర జూన్ 12 ప్రభాతవార్త :



ప్రజల అవసరాలు పర్యావరణ పరిశుభ్రత పరిస్థితుల పై దృష్టి సారించే చర్యల లో భాగంగా నేపథ్యంలో తక్షణమే రైల్వే ట్రాక్ ప్రాంతంలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదేశించారు. గురువారం మధిర మున్సిపాలిటీ లో కొనసాగుతున్న 100 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధిర మున్సిపాలిటీ పరిధిలో పర్యటించారు. దీనిలో భాగంగా మధిర రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర ప్రజలకు జరుగుతున్న అసౌకర్యాన్ని గమనించి అక్కడ కల్వర్టు నిర్మాణానికి పరిపాలన పరమైన అనుమతి ఇచ్చారు. స్థానిక ప్రజల విన్నపాల మేరకు అతి త్వరలో ఈ యొక్క పనులు చేపట్టాలని రైల్వే శాఖ, మున్సిపల్ కమిషనర్ ఆరిగల సంపత్ కుమార్ కు ఆదేశాలు జారీ చేశారు.

# బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు..

## - సీనియర్ సివిల్ జడ్జి ఎన్.ప్రశాంతి

మధిర జూన్ 12 ప్రభాతవార్త :



బాలలను మైనర్లను వెట్టిచాకిరికి లేదా కార్మికులుగా నియమించుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మధిర ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్. ప్రశాంతి తెలిపారు. మధిర కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకొని గురువారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయ సేవా అధికార సంస్థ చైర్ పర్సన్, మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. ప్రశాంతి మాట్లాడుతూ, బాలల హక్కులను పరిరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. వారికి విద్యా బోధనాలు తెప్పించడం ద్వారా సృజనాత్మకమైన బావి భారత పౌరులుగా ప్రపంచానికి దేశానికి అవసరమైన మానవ వనరులుగా ఎదుగుతారని అన్నారు. తద్వారా సమాజంలో గౌరవం తీసుకురావాలని, బాలల హక్కుల గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నమధిర కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల మాట్లాడుతూ, బాల కార్మికులను పనిలో పెట్టుకోకుండా మనందరం ముందుగా భాద్యత తీసుకోవాలని సూచించారు. మధిర ప్రాంతంలో ఏ షాపు లో అయినా ఇంట్లో అయినా ఎట్టి పరిస్థితుల్లో పనిలో బాలలు పాల్గొనకుండా చూడాలని కోరారు. ఈ విషయం లో తల్లిదండ్రులు మరింత భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర కార్మిక శాఖ అధికారి కోర్ని చందర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు,సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, నంబూరి జనార్ధనరావు, డి.జగన్ మోహనరావు,జే రమేష్ ,ఎన్ రవి,టి వెంకటరావు, ఎస్ సునీత , కోర్ట్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్స్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా వ్యవసాయ పెట్టుబడి సహాయ పథకం వానాకాలం 2025 26కు రైతులుదరఖాస్తు చేసుకోవాలి

## - మండల వ్యవసాయ అధికారి

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలో కొత్తగా పట్టాదారు పాస్బుక్ పొందిన రైతులు వానాకాలం రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పత్రాలు 1 పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్ 2 ఆధార్ కార్డు జిరాక్స్ 3 బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ 4 దరఖాస్తు ఫారం పైన తెలుపబడిన పత్రాలను సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిఏఈవో గారికి సమర్పించాలి. 05062025 నాటికి భూ భారతి ధరణిపోర్టల్ లో ఉన్న పట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూపరిపాలన ప్రధాన కమిషనర్సి సి సి ఎల్ ఎ నుండి పొందబడింది. డిజిటల్ సంతకం అయిన రైతులు అర్హులు. గతంలో రైతు భరోసా పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు అని తెలిపారు.

# రైతుల గోడు పట్టించుకోని మిషన్ భగీరథి అధికారులు

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గత కొంతకాలంగా మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిపోయినప్పటికీ అధికారులకు తెలియజేసినప్పటికీ ఎటువంటి. వ్యవసాయ పనులు జరుగుతున్న ఇంకా పైప్ లైన్ రిపేర్ చేయకపోవడం వలన తమ పొలాలను శుభ్రం చేసుకొని పంట వేసుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులను అడిగితే చేస్తామనే సమాధానం వస్తుందే తప్ప గత రెండు మూడు నెలల నుండి దానిని పట్టించుకునే నాధుడే లేడు. దీనితో పొలలో శుభ్రం కాక పొగ గేదెలు నివాసం ఉండే విధంగా తయారయినాయి ఇవి మంచినీళ్ల సరఫరా చేసే పైప్ లైన్లు కాకుండా బురద నీళ్ల ఉండే విధంగా తయారయ్యాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా తమ గూడు పట్టించుకోవాలని రైతులు ప్రాధేయ పడుతున్నారు

# మా భూమి మాకు కావాలి

**- మూడు రోజులుగా సాగిన పాదయాత్ర**

**- వర్షంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**



కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:

మా భూమి మకే కావాలి అని ఆదివాసీలు అశ్వారావుపేట నుండి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. చంటి పిల్లలకు ఎత్తుకొని , యువకులు, వృద్ధులు సుమారు 80 కిలోమీటర్లు 150కుటుంబాలు



మూడు రోజులుగా పాదయాత్ర చేసి న్యాయం జరిగే వరకు కదిలేది లేదని జోరు వానలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేయడం తో ఎట్టకేలకు జిల్లా అదనపు కలెక్టరు వేణుగోపాల్ వారి సమస్యను సావధానంగా విని జిల్లా కలెక్టర్ కు సమస్యను వివరించి 10రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన ముగించారు. అశ్వారావుపేట మండలం రామన్నగూడెం లో నివాసం వుంటున్న ఆదివాసీలు సర్వే నెంబర్ 30,36,39లలో గత1954 నుండి తాతల కాలం నుండి 150కుటుంబాలు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నాయని ఆదివాసి నాయకుడు మడకం నాగేశ్వర్ రావు తెలిపారు. పట్టా పాస్ పుస్తకాలు సైతం ప్రభుత్వం ఇచ్చిందని, అయినప్పటికీ లంకల పల్లి రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ ఇదే అంటూ , ఇది అటవీ శాఖకు చెందినదని ఆదివాసీలను ఇబ్బందులు పెడుతూ వ్యవసాయం చేసుకోకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హై కోర్టు సైతం 2011 లో ఈ భూమి సాగుచేసుకుంటున్న 573 ఎకరాలు ఆదివాసీలదేనని స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ కోర్టు తీర్పును సైతం అధికారులు అమలు చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గత దశాబ్ద కాలంగా అధికారులు ఈ సమస్యను పట్టించుకోకుండా తమను సేద్యం చేయకుండా అడ్డుకుంటున్నారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జాయింట్ సర్వే చేయించి మా భూములు మాకు అప్పగించాలని కోరారు. అదే విధంగా రామన్నగూడెంలో మంజూరైన నాలుగు ఇందిరమ్మ గృహాల ను సైతం గిరిజనేతరులకు కేటాయించి పేసా చట్టం ను తుంగలో తొక్కారని , ఆదివాసీలకు అన్యాయం చేస్తున్న ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి నీ తక్షణమే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు ఆదివాసి హక్కుల సంఘం, తుడుం దెబ్బ నాయకులు వాసం రామకృష్ణ దొర, ఆరెం ప్రశాంత్ తదితరులు సంఘీభావం తెలిపి పది రోజుల్లో సమస్య పరిష్కరించకుంటే భూమిని స్వాధీనం చేసుకుంటామని అధికారులకు స్పష్టం చేశారు.



# రోడ్డు ప్రమాదానికి గురైన ఏఐటీయూసీ నేత రాజ్‌కుమార్

**- పరామర్శించిన కొత్తగూడెం నాయకులు**

కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:



సింగరేణి కాలారీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జనరల్ సెక్రటరీ కె. రాజకుమార్ బుధవారం ఉదయం మణుగూరులో జరిగిన యూనియన్ సమావేశానికి హాజరై భూపాలపల్లి కి వెళ్తున్న సందర్భంలో తాడ్వాయి, పస్ర మధ్యలో కార్ ముందు టైర్ భరస్ట్ అయి రోడ్ పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీ కొని రోడ్ ప్రమాదనికి గురికావడం జరిగిందని, అదృష్ట వశాత్తు ఏర్ బాగ్స్ ఓపెన్ కావడంతో సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడం జరిగింది. ప్రస్తుతం జనరల్ సెక్రటరీ రాజకుమార్, కార్ డ్రైవరు శ్రీనివాస్ భూపాలపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ చికిత్స తీసుకుంటున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారిని భూపాలపల్లి ఏరియా హాస్పిటల్‌లో ఆయనతో పాటు ఏఐటీయూసీ నాయకులు సారయ్య, డి. రాజారం, దామోదర్, రమణ మూర్తి, అఫ్జల్ తదితరులు పరామర్శించడం జరిగింది.

# సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టం

**- ఉన్నతాధికారుల సూచనల మేరకు విధులు నిర్వహించాలి**

**- కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిఎం పర్సనల్**

కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:

నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలని జీఎం పర్సనల్ వెల్ఫేర్ కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ ఛాంబర్‌లో కార్పొరేట్ ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్స్ లో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్ గారు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భముగా జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ..... సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకములో భాగముగా ఈ రోజు ఆరుగురుకి (బి.ప్రవీణ్ కుమార్, నక్క రవి కిరణ్, బి.విజయ్, సిహెచ్.ఆనంద్, తస్నీమ్ అలీం, సయ్యద్ ఫర్వీన్‌లకు నియామక పత్రాలు అందచేశామనితెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు విద్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రముంలో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.రాము, ప్రాతినిధ్య సంఘం( ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబరరావు, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణరావు, బి.శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం జి.కే.కిరణ్ కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సీనియర్ అసిస్టంట్ లు శ్యామ్ కిరణ్, సింధుశ్రీ పాల్గొన్నారు.



# బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించండి

**- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:

బడి ఈడు బాలలందరూ బడిలోనే ఉండాలని బాల కార్మికులు గా ఎవరూ మిగిలిపోకూడదని జిల్లా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను ఆయన గురువారం తన చాంబర్లో ఆవిష్కరించి మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున బడి ఈడు పిల్లలందరినీ కూడా పాఠశాలలో చేర్పించాలని ఎవరు కూడా పని ప్రదేశంలో ఉండవద్దని బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖ బడిబాట ఖ కార్యక్రమం ప్రారంభమైనందున ప్రజలు, తల్లిదండ్రులు , అధికారులు అందరూ కలిసి నూరు శాతం పాఠశాలలో నమోదు జరిగే విధంగా కృషిచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలలు ఎక్కడెక్కడ పని ప్రదేశాలలో ఉన్నారో గుర్తించాలని, జిల్లాలోని బడిఈడు బాలలందరూ తప్పనిసరిగా పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎం డి షార్ఫోద్దీన్ , జిల్లా బాలల పరిరక్షణ అధికారిని హరి కుమారి, డిసిపియు యూనిట్ బాధ్యులు అజీజ్, నాగరాజు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలి

**- ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ఊరుకునేది లేదు**

**- వార్డెన్లు, హెచ్‌ఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**- ఐటీడీఏ పీవో రాహుల్**

కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ ప్రారంభమైనందున విద్యార్థినీ విద్యార్థులు సెలవులు ముగించుకొని అందరూ పాఠశాలలకు చేరుకునేలా సంబంధిత హెచ్‌ఎంలు వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు కొత్తగూడెం, పాల్వంచలోని పోస్ట్ మెట్రిక్ బాలికల కళాశాల, ప్రీ మెట్రిక్ పాఠశాలలను ఆయన సందర్శించారు. పాఠశాలల్లోని హాస్టల్ గదులు డార్మెట్రీ, డైనింగ్ హాల్, బాత్రూమ్స్, వంటగది, వసతి గృహాలలోని పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు ముగించుకొని విద్యార్థినిలు అందరూ వారి వారి పాఠశాలలకు వచ్చే విధంగా సంబంధిత హెచ్‌ఎంలు వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి తల్లిదండ్రులకు తెలియజేసి సోమవారం నాటికి 100 పిల్లలందరూ వారి ఇన్స్టిట్యూషన్ లో ఉండాలని, పిల్లలు రాగానే వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. పరిసరాల చుట్టూ శుభ్రం చేయించాలని, డ్రైనేజీలు, బాత్రూములు, అన్ని శుభ్రంగా ఉంచి పిల్లలకు సురక్షితమైన మంచినీరు సరఫరా అయ్యేలా చూడాలని, అనంతరం విద్యార్థినిలతో మాట్లాడుతూ వేసవి సెలవులకు సొంత ఊర్లకు వెళ్లి వచ్చినందున ప్రస్తుతం వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే వార్డెన్ కు తెలియజేయాలని, చదువు పట్ల మాత్రం నిర్లక్ష్యం వహించ కుండా ఇప్పటినుంచే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారో ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సౌకర్యవంతంగా వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, జూన్ 12, ప్రభాత వార్త : వ్యాపారులు, కొనుగోలుదారులకు అనుగుణంగా సౌకర్యవంతంగా వీధి వ్యాపారుల ప్రాంగణంను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఖమ్మం పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను





అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మార్కెట్ కు కావాల్సిన అదనపు వసతులు, జరుగుతున్న నిర్మాణ పనులపై కలెక్టర్ పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. వీధి వ్యాపారుల ప్రాంగణంలో కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మరిన్ని వసతులు కల్పించాలని తెలిపారు. మార్కెట్ బయట ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను మరొక ప్రాంతంలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం బయట ఉన్న టాయిలెట్స్ తీసివేసి, రోడ్డు నుంచి మార్కెట్ లోపలికి అందంగా ఉండేలా చిన్న ఎత్తులో గోడ నిర్మించాలని, ఆ గోడకు గ్రిల్స్ ఏర్పాటు చేసి, పార్కింగ్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ షిఫ్టింగ్ పనులు వారం రోజులలో, మరో రెండు వారాలలో గోడ నిర్మాణం పనులు పూర్తిచేయాలని అన్నారు. వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ లో ఏర్పాటు చేస్తున్న షెడ్ ల నిర్మాణం, మార్కెట్ లోపల స్త్రీ, పురుషులకు వేరు వేరుగా నిర్మిస్తున్న టాయిలెట్ నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మార్కెట్ లో ఉన్న వ్యాపారస్తులకు చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునే విధంగా ఆర్థిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### 15 నుంచి పీ.ఎం. ధర్తీ ఆబా జన్ జాతీయ

# గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పై అవగాహన సదస్సులు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, జూన్ 12, ప్రభాత వార్త : జూన్ 15 నుంచి 30 వరకు పీ.ఎం. ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనుల వికాసానికి, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పీ.ఎం. ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో 35 గిరిజన ఆవాసాలను ఎంపిక చేశామని అన్నారు. గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ద్వారా ప్రకటించబడిన పీ.ఎం. ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకం పై అవగాహన కల్పించుటకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులలో ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కుల సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డు, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ మొదలగునవి అర్హులకు అందించడం జరుగుతుందని అన్నారు. గిరిజన గ్రామాలైన మాదారం, పేరుపల్లి, భాగ్య నగర్ తండ, దుబ్బా తండా, గిద్దవారి గూడెం, మాణిక్యారం, బాజు మల్లయిగూడెం, చీమలపాడు, గరిడేపల్లి, పొన్నేకల్, గోవిందరాల, నెమలిపురి, పింజరమడుగు, యాతాలకుంట, బుగ్గపాడు, చెరుకుపల్లి, బురద రాఘవాపురం, నాచారం, రేపల్లెవాడ, కాకర్వాయి, సోలిపురం, హస్నాబాద్, ఇస్లావత్ తండా, హైదర్ సాయి పేట, ఎదుల్ల చెరువు, గైగొల్లపల్లి, చౌటపల్లి, భగత్ వీడు, గొరిల్లా పాడుతండ, కోక్యా తండా, దారవీడు, ఈర్లపూడి, చింతగుర్తి, పైనంపల్లి, లక్ష్మీ మ్మపురం లలో ప్రత్యేక క్యాంపులు జరుగుతాయని అన్నారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు అవగాహన సదస్సులు నిర్వహించి సంబంధిత మండల కమిటీ అధికారులైన ఎంపీడీవో, తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, విద్యుత్ శాఖ, గ్రామీణ నీటి పారుదల, మండల విద్యాశాఖ, అటవీ, హౌజింగ్, రోడ్లు భవనాల శాఖ అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఆధార్ కార్డు ఆహార భద్రత కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు, కుల సర్టిఫికెట్, జన ధన్ బ్యాంక్ అకౌంట్ కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జూన్ 15 నుంచి 30 వరకు గిరిజన ఆవాసాలలో జరిగే పీ.ఎం. ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ అవగాహన సదస్సులను సంబంధిత గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాల కార్మిక నిర్మూలన అందరి సామాజిక బాధ్యత

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.

కొత్తగూడెం, జూన్ 12 - ప్రభాతవార్త: ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి ఏడాది జూన్ 12న జరుపుకుంటారని, పటిష్టమైన సామాజిక రక్షణ అంతస్తులను స్థాపించడానికి, బాల కార్మికుల నుండి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ






కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. గురువారం పెద్ద బజార్ కొత్తగూడెం లో హమాలి కార్మికులతో జరిగిన న్యాయ అవగాహనా కార్యక్రమంలో ఆయన అన్నారు. పేదరికం వలన చాలామంది బాలలు బాల కార్మికుల మారుతున్నారని న్యాయమూర్తి తెలిపారు. ఇటుక బట్టీలో పనిచేసే కార్మికులు పేదరికంతో దినసరి కూలీలుగా మారుతున్నారని తెలిపారు. కార్యక్రమం అనంతరం పెద్ద బజారులోని కిరాణా షాపులను న్యాయమూర్తి తనిఖీ నిర్వహించారు. యజమానులు చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, మర్చంట్ కమీషన్ అధ్యక్షుడు పల్లపోతు సాయి, హమాలి కార్మికుల సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి హమాలీలు పాల్గొన్నారు.




# రామకృష్ణ విద్యాలయంలో గాయత్రీ హోమం

ఖమ్మం కల్చరల్ జూన్ 12 ప్రభాతవార్త:



సరస్వతి విద్యాపీఠం అనుబంధంగా ఉన్న రామకృష్ణ విద్యాలయంలో నూతన విద్యా సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని గురువారం గాయత్రీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . ఈ వార్షిక సంవత్సరం విద్యా సంవత్సర ఆరంభానికి సంకేతంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడుతుంది . ఈ కార్యక్రమంలో విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు వారి సతీమణి దేవకి రూపావతి ( పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ) హోమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైనవారు పదవీ విరమణ పొందిన ప్రభుత్వ హెడ్ మాస్టర్ రామ్ మోహన్ , ప్రాంత శిక్షనిక్ ప్రముఖ్ నల్లాను చక్రవర్తుల కృష్ణమాచార్యులు వారి సతీమణి శేష కుమారి , విభాగ్ ఉపాధ్యక్షులు వేమవరపు సుబ్బారావు , విభాగ్ కార్యదర్శి కారవాది శ్రీనివాసరావు , సురేఖ , చంద్ర శేఖర్ , అండే బాబు , ప్రధానాచార్యులు సంతోష గౌతమ్ . ఈ కార్యక్రమానికి పాఠాలు భోదించే ఆచార్యులు , తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమాన్ని ఘనవిజయవంతం చేశారు . గాయత్రీ హోమం జ్ఞానానికీ , వివేకానికీ సంకేతంగా నిలిచింది . ఇది కొత్త విద్యా సంవత్సరానికి శుభప్రదమైన ప్రారంభాన్ని!!సూచిస్తోంది .

# కోయ చలక, రేగుల చలక రైతులకు మహర్దశ

## సుమారు రూ 5 కోట్లతో బీటీ రోడ్డు

## నేడు శంకుస్థాపన చేయనున్న మంత్రి తుమ్మల

రఘునాథపాలెం జూన్ 12 ప్రభాతవార్త



రఘునాథపాలెం మండలం రేగుల చలక ,కోయ చలక రైతులు ఎన్నో ఏళ్లుగా రహదారి లేక డొంక రోడ్డులో బురదలో పంట పొలాలకు వెళ్లాలంటే రైతులు నాన అవస్థలు పడేవాళ్లు ఈ నేపథ్యంలో రేగుల చలక కాంగ్రెస్ నాయకులు ఎండ్లపల్లి సత్యం ప్రతిసారి మంత్రి తుమ్మల తన ఇంటికి వచ్చినప్పుడు పదేపదే అడగడంతో అవసరాన్ని గుర్తించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగిన వెంటనే బీటీ రోడ్డు నిర్మాణానికి ఐదు కోట్ల కేటాయించడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు శుక్రవారం బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి తమ్ముల శంకుస్థాపన చేయనున్నారు .

. మంత్రికి రుణపడి ఉంటాం: ఎండ్లపల్లి సత్యం. గత 50 ఏళ్లుగా పంట పొలాలకు ఎరువులు తీసుకుని వెళ్లాలంటే బురదలో నాన అవస్థలు పడే వాళ్ళమని మంత్రి కృషితో మా రైతుల కష్టాలు తీరన్నాయని మంత్రి తుమ్మలకు రుణపడి ఉంటామని ప్రభాతవార్తకు ఆయన తెలిపారు.

## మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) గుండా శ్రీనివాస్ గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పీవీకాలనీ సింగరేణి హైస్కూలును సందర్శించి పరిశీలించారు. 2024 విద్యాసంవత్సరంలో 10ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలుగా పదోన్నతి పొందిన ఆర్.కళ్యాణికి ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో కూడా పాఠశాలను ప్రగతిపథంలో ముందుకు నడిపిస్తూ ఉత్తమ మార్గంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాల కొత్తగూడెం నందు ఏఐఎంఎల్ డేటా సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ వంటి నూతన కోర్సులను సింగరేణి జూనియర్ కళాశాలలో ఐపీఈతో పాటు జేఈఈ, నీట్, ఎంసెట్, సీపీటీ, క్లాట్ కోచింగ్ ఇవ్వడం



జరుగుతుందన్నారు. సింగరేణి స్కూల్స్‌ల్లో ఇంటిగ్రేటెడ్ పాలిసెట్ అండ్ ఒలింపియాడ్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఇన్‌చార్జి హెచ్ఎం పూల్‌సింగ్, ఉపాధ్యాయులు వేణు, కృష్ణబాబు, మస్తానయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- పేద ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం**

**- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మండలంలోని తాటిగూడెం గ్రామపంచాయతీ ఇప్పచెట్టు గుంపు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు దుర్గం కిరణ్ నూతనంగా నిర్మించే ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అని అన్నారు .పేద ప్రజలకు న్యాయం జరగాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు, గాంధర్ల రామనాథం, దుర్గం కన్నయ్య, కార్యకర్తలు గ్రామస్తులు, మహిళలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపీఎఫ్ పాస్‌పుస్తకాలు వెంటనే అందజేయాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఇఫ్టూ నాయకుల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ జమవివరాల పాసుపుస్తకాలు వెంటనే అందజేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాష, ఏ.మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తున్నాం**

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**పినపాక ప్రభాతవార్త జూన్ 12:**

పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తూ,ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు,పేద విద్యార్థులకు ఉచిత విద్య,వసతి సౌకర్యాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం,ఆశ్రమ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడమే కాకుండా పేదలకు కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మండల గురువారం పర్యటించిన ఆయన పొట్లపల్లి గ్రామపంచాయతీ గడ్డిగూడెంలో కొమరం వారి జాతరలో,బోటి గూడెం పంచాయతీ మడతనకుంటలో నల్ల పోచమ్మ జాతరలో పాల్గొన్నారు. జాతరలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివాసి వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా ఇల్లును ప్రారంభోత్సవం చేశారు.అదేవిధంగా సీతంపేట పంచాయతీ, సీతారామపురం గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. బోటిగూడెం గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ గ్రామ సదస్సులో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే



అన్నారు. భూపాలపట్నం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఆయన పాఠశాలకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీవో సునీల్ కుమార్ కు సూచించారు. ప్రతిపక్షాలకు పని లేక ఏదో ఒకటి మాట్లాడటం పరిపాటిచేసుకున్నారన్నారు. నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి రోల్ మోడల్ గా నిలిపే బాధ్యత తనదన్నారు. మణుగూరు వంద పడకల హాస్పిటల్, పినపాక జూనియర్ కాలేజీ గతంలో తన హయాంలోనే వచ్చిందన్నారు.గత పాలకులు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదన్నారు. మాటలతోనే కాలం వెల్లదీశారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదన్నారు.అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, స్పెషల్ ఆఫీసర్ తాతారావు, ఎంపిడివో సునీల్ కుమార్, తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, సూపరిండెంట్ శ్రీనివాసరావు, హౌసింగ్ డిఈ, ఏఈలు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరినారును పరిశీలించిన ఏఈవో లక్ష్మణ్‌రావు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 ః**



మణుగూరు మండలంలోని గుట్టమల్లారం గ్రామంలో వరినారులను వ్యవసాయశాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు గురువారం పరిశీలించారు. వరినారు సాగుచేస్తున్న రైతులకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వాలి

**- మాజీ ఎంపీ మిడియం బాబూరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 ః**

50ఏళ్లుగా నష్టపరిహారం కోసం పోరాడుతున్న సింగరేణి భూనిర్వాసితులకు కోర్టు తీర్పు ప్రకారం ప్యాకేజీ అందజేయాలని సీపీఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు అన్నారు. కోర్టు తీర్పు అమలుచేయని ఆర్డీవోపై దశలవారీ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. 1975పైలెట్‌కాలనీ ముత్యాలమ్మగుడి ప్రాంతంలో సింగరేణిలో భూములు కోల్పోయిన 52ఎకరాలను సంబంధించి 22కుటుంబాలకు ఆనాడు తక్కువ ప్యాకేజీ ఇవ్వడంతో తీసుకోకుండా తిరస్కరించారన్నారు. ఆ తర్వాత 2011లో వారు కోర్టును ఆశ్రయించారని, 2023లో కోర్టు భూనిర్వాసితులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. 2023 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోర్టు ఆదేశాలు జారీచేసినప్పటికీ ఆర్డీవో స్థానిక తహశీల్దార్ 2023లో వచ్చిన తీర్పు ఆధారంగా 34ఎకరాలకు రూ.8కోట్లకు సింగరేణి ప్రభుత్వానికి చెల్లించిందన్నారు. ప్రభుత్వ అధికారులు తమకు కమీషన్ ఇస్తేనే ప్యాకేజీ



ఇస్తామని నిర్వాసితులను బెదిరిస్తూ ఇప్పటివరకు ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. నిర్వాసితులకు వెంటనే ప్యాకేజీ అందజేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, సత్రపల్లి సాంబశివరావు, నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాసరావు, నెల్లూరు నాగేశ్వరరావు, పాయం భద్రయ్య, పిట్టల నాగమణి, తిరుమలయ్య, కాంతయ్య, లక్ష్మీనారాయణ, పుల్లయ్య, సారిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్స్‌లో అధికఫీజులు అరికట్టాలి

**- మణుగూరు ఎంఈవోకు సామాజిక కార్యకర్త బాబూరావు వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 ః**



ప్రవైటు పాఠశాలల్లో అధిక ఫీజులు అరికట్టాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు గురువారం స్థానిక ఎంఈవో స్వర్ణజ్యోతికి వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు పాఠశాలల్లో టెక్ట్ బుక్స్, యూనిఫాంలను అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

# చిన్నారులు బడిలో ఉండాలి: జడ్జి చంద్రిక

**ఇల్లందుటౌన్, జూన్ 12, ప్రభాతవార్త:**

చదువుకునే చిన్నారులు ఉండాల్సింది పనిలో కాదని, బడిలో అని ఇల్లందు మండల న్యాయ అధికార సంస్థ చైర్మన్, ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణలో ప్రపంచ బాల కార్మిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయ సదస్సుల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి మన వంతు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రులకు వారి ఆర్థిక పరిస్థితి స్తోమత లేనందున పిల్లలను కూడా పనులకు పంపిస్తున్నారని, చాలామంది పిల్లలు మన కళ్ళముందే పనిచేస్తున్న చూసి చూడనట్టు ఉండడం కూడా మన తప్పు అని, మనకు కూడా బాధ్యత ఉండాలన్నారు. బాల కార్మికులను అని తెలిసి పనిలో పెట్టుకున్నట్లు మా దృష్టికి వస్తే యజమాని పై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామనమన్నారు. సమాజంలో ఉంటున్నందున మనం కూడా మన వంతు బాధ్యతగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కాల్ చేసే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా న్యాయ చైతన్య సదస్సు ఆధ్వర్యంలో త్వరలోనే గ్రామస్థాయి, ఇల్లందు



పట్టణస్థాయిలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి సదస్సులను ఏర్పాటు చేస్తామని, ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే శిక్షార్హులవుతారని స్పష్టం చేశారు. ఈనెల 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కు కక్షిదారులు హాజరై రాజీ పడదగిన కేసులు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సీనియర్ న్యాయవాది పిరమిడ్ వెంకటేశ్వర్లు, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం: ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, జూన్ 12, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గురువారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 24 వార్డులలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు



ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇంటినిర్మాణం చేపట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గతం, ప్రస్తుతం తన హయాంలోనే నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు కావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ చేపట్టడం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందాయన్నారు. 24 వార్డులలో పెద్ద ఏత్తున స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ, ఏఈ, మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, మున్సిపల్ డీఈ మురళీ, ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల. సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియెల్, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు జాఫర్, ఈసం లక్ష్మణ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, 24 వార్డుల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్టీ ఉద్యోగుల రికార్డులను పరిశీలించిన జయం

**ఇల్లందు అర్బన్, జూన్ 12, ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎస్టి ఎస్సీ డబ్ల్యూఏ ఉద్యోగుల ఏరియా స్థాయి అంతర్గత నియామకాలు, పదవుల్లో షెడ్యూల్ తెగ రిజర్వేషన్ నియామకాల అమలుకు సంబంధించిన రోస్టర్ రికార్డులను గురువారం చీఫ్ లైజనింగ్ ఆఫీసర్ (ఏరియా జియం) వీసం కృష్ణయ్య, కమిటీ సభ్యులు ఏ. భాస్కరరావు, బి. నాగేశ్వరరావు, యు. బ్రహ్మం లు పరిశీలించారు. అనంతరం ఏరియాలోని వివిధ గనులు విభాగాలలో ఉన్న ఖాళీలను అనుగుణంగా చేపట్టిన నియామకాలు పదోన్నతుల వివరాలను డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుగుణంగా ఏరియాలో అమలు చేస్తున్న రోల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. షెడ్యూల్ తెగల రిజర్వేషన్ నిష్పత్తి ప్రకారం వివిధ గనులు విభాగాలలోని ఖాళీలను భర్తీ చేయాలని ఏరియాలో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలు అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని ఎస్టి ఉద్యోగుల సంఘం ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, డిజియం (పర్సనల్) తుకారం, అధికారులు రత్నం, వెంకటేశం, ఎస్టి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఎ. ఉపేందర్, వి. కిషన్, యల్. ఏర్య, బి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వెంగళరావు వర్ధంతి..

**ఇల్లందుటౌన్, జూన్ 12, ప్రభాతవార్త:**

దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 26వ వర్ధంతి వేడుకలను గురువారం జలగం యువసేన ఆధ్వర్యంలో మూడవ వార్డులో ఘనంగా నిర్వహించారు. జలగం యువసేన నియోజకవర్గ కన్వీనర్ దాసరి శంకర్ ఆధ్వర్యంలో జలగం వెంగళరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాను పారిశ్రామిక, వ్యవసాయ పరంగా ఎంతో అభివృద్ధి చేసిన ఘనత జలగం వెంగళ రావుకే దక్కుతుందన్నారు. విద్య, వైద్యం, బిపిఎల్ అశ్వాపురం, హెవీ వాటర్ ప్లాంట్, నవభారత్, స్పాంజ్ ఐరన్, నాగార్జున ఏడుమ కాలువల ద్వారా ఉపాధి, వ్యవసాయానికి సాగునీరు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జలగం యువసేన నాయకులు వేమూరి విక్టోరియా, ఆగమ్మ, నవీన్, వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, కె. శ్రీనివాస్, కోటేష్, ఊకె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**ఇల్లందుటౌన్, జూన్ 12, ప్రభాతవార్త:**

రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని కొమరారంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా ధరణిని బంగాళాఖతంలో కలిపి భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. సన్న చిన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని రైతులకు హక్కులు కల్పించాలనే ఉద్ధేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతన భూ భారతి చట్టం తీసుకురావడం సంతోషకరమని తెలిపారు. తరాలుగా సాగు చేసుకుంటూ పట్టాలు లేని రైతులందరికి ప్రజా ప్రభుత్వం సమగ్రంగా సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వబోతుందని, గత ప్రభుత్వ హయంలో రైతులందరికి సబ్సిడీలను ఇవ్వకుండా మోసం చేసిందని, ప్రజా ప్రభుత్వం రైతుల మేలుతో పాటు ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు ఉచిత బస్ వంటి ఉచిత పథకాలను ఇస్తుందని, ప్రతి పేదవాడు మూడు పూటలా తీనేందుకు సన్న బియ్యం ఇస్తుందన్నారు. ప్రజల కోసం పరితపించే ప్రజా ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు. అనంతరం నూతన పట్టాల కొరకు రైతులు అధికారులకు అర్జిలు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోట రవికుమార్, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# పెంచిన బస్సు పాస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్సు పాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు పాసులపై 20 నుండి 50 వరకు పెంచడం వల్ల ప్రజలపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. విద్యార్థుల బస్ పాస్ పై కూడా చార్జీలు పెంచడంతో సామాన్య విద్యార్థులపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. స్కూల్ ఓపెనింగ్ కావడంతో పల్లె ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు పాసుల ద్వారా వచ్చి చదువుకునే విద్యార్థులకు భారం అవుతున్నాయని అన్నారు. తక్షణమే పెంచిన బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు పథకం పెట్టి వచ్చిన నష్టాన్ని ఈ విధంగా చార్జీలు పెంచి సామాన్య ప్రజలపై భారాల మోపడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి నాగరాజు,సంద్ర భూపేంద్ర, కుంజా శ్రీనివాస్, ఎస్.అజయ్ కుమార్,కోరాడ శ్రీనివాస్, ధనకొండ రాఘవయ్య, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, శాఖ కార్యదర్శిలు రామకృష్ణ,జి.నాగలక్ష్మీ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

- నేనుసైతం చేయూత కార్యక్రమానికి శ్రీకారం
- స్వయం సహాయక సంఘాలకు రూ.1.13కోట్ల చెక్కులు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, జూన్ 12 ప్రభాతవార్త:





నోతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట హైస్కూల్లో గురువారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యా ప్రాముఖ్యతను వివరించారు. నేటి విద్యార్థులు రేపటి పౌరులని వారు చదువులో మెరుగులు దిద్దుకొని సాంకేతిక పరిజ్ఞానం మానవీయ విలువలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా సేవలు ప్రతిబింబించేలా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఒక నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే వివరించారు. విద్యారంగ అభివృద్ధే సమాజ అభివృద్ధికి నాంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి నేనుసైతం చేయూత అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్వయంగా ప్రవేశపెట్టి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలలో అత్యవసర వసతులు కల్పించడానికి శ్రీకారం చుట్టి ప్రముఖులు విద్యావంతులు ఉద్యోగ వ్యాపార సామాజిక సేవ కార్యకర్తల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులకు చేయూతనందిస్తామని పేర్కొన్నారు. అనంతరం ద్వారా మహిళలకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సహకారంతో బ్యాంకు లింకేజీ ద్వారా మంజూరైన రూ.1.13కోట్ల చెక్కును అందజేసి మహిళలను నిధులు సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ప్రసాద్ రావు, వలుపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు పంపిణీ

దమ్మపేట రూరల్, జూన్ 12 ప్రభాతవార్త :



పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని పట్వారి గూడెం ప్రాథమిక పాఠశాలను, ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య బోధించే ఉపాధ్యాయుల కృషి ఉన్నతమైందన్నారు. వేసవిలో ప్రత్యేక శిక్షణ విద్యా బోధనకు ఎంతో ఉపయోగపడుతుందని, శిక్షణ ద్వారా ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ ఎం. కోటేశ్వరి, మండల విద్యాశాఖ అధికారిని కీసర లక్ష్మి, ఏపిఎం వినోద్, క్రాంతి ,ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట..

- హాజరైన సిడిపిఓ హేమసత్య...

దమ్మపేట రూరల్ జూన్ 12 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దమ్మపేట అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని మల్లారం సర్కిల్ దమ్మపేట1 అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈనెల 10 నుంచి 17వ తేదీ వరకు పూర్వ ప్రాథమిక విద్య కొరకు నూతన విద్యార్థుల నమోదు ప్రక్రియను, విజయవంతం చేయటానికి అంగన్వాడీ కేంద్రాల్లో ర్యాలీలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా దమ్మపేట వన్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన అమ్మ మాట అంగనవాడి బాట ర్యాలీలో ప్రాజెక్టు అధికారిని హేమసత్య సూపర్వైజర్ సాలమ్మ హాజరై అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వ అందిస్తున్న పౌష్టికాహార పదార్థాల గురించి తల్లులకు వివరించారు. యుక్త వయసు బాలికలకు సిక్కిలను అందజేయడం జరిగింది. ప్రీ స్లస్ పిల్లలు గృహాలకు వెళ్లి పిల్లల్ని అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చక్రపు సుమతి గోల సీతారావమ్మ, గౌసియా, బేగం, పాఠశాల టీచర్లు తల్లులు పిల్లలు హాజరైన వారిలో ఉన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

దమ్మపేట రూరల్, జూన్ 12 ప్రభాతవార్త :



విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్ ఉద్యోగుల సంయుక్త కార్యచరణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ను గురువారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకత్వంలో విద్యుత్ సంస్థలో 1999 నుండి 2004 మధ్యకాలంలో పనిచేస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణను విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించవలసిందిగా వినతి పత్రాన్ని అందించామన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఇల్లందు ఏడీఈ ఏ. కోటేశ్వరరావు, ఏ ఏ ఓ. పి. వి. సుధాకర్, 1104 యూనియన్ జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, 327 యూనియన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, క్రరీ వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటరాజు, ఉదయ్, బీసీఓబీ జిల్లా నాయకులు రాజేష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ఎమ్మెల్యే జారె



దమ్మపేట రూరల్, జూన్ 12 ప్రభాతవార్త :

భూ భారతి చట్టం ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని రంగు వారు గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకంగా సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ చట్టం ద్వారా రైతులకు, భూస్వాములకు ఎటువంటి సమస్యలు లేకుండా తమ హక్కులను రిజిస్టర్ చేయించుకునే అవకాశం ఈ చట్టం కల్పిస్తుందన్నారు. గ్రామస్థాయిలోనే డిజిటల్ కార్డులు అందుబాటులో ఉండటం ద్వారా నూతన రెవెన్యూ చట్టం పారదర్శకంగా నిర్వహించబడుతుందని ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో తాహసిల్దార్ భగవాన్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థను అంతం చేయాలి

- మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 ః




బాలకార్మిక వ్యవస్థను అంతం చేయడానికి జాతీయ ఉద్యమం చేద్దామని మణుగూరు ఎంఈవో స్వర్ణజ్యోతి అన్నారు. ఆమె గురువారం మణుగూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలకార్మిక వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డవలప్మెంట్ (ఏఐడీ) సంస్థ ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభమైనందున బడీడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించాలని ఎవరూ కూడా పనిప్రదేశాలలో ఉండవద్దన్నారు. బాలకార్మికులను రక్షించడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డవలప్మెంట్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హరిప్రసాద్, లేబర్ ఆఫీసర్ నాగరాజు, ఎస్సై మనీషా, నాగుల జ్యోతి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, కల్పనాదేవి, పద్మ, కుటుంబరావు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య

## క్వాలిఫైడ్ టీచర్లతోనే విద్యా బోధన

*కారేపల్లి జూన్ 12 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఉంటుందని అనుభవజ్ఞులైన క్వాలిఫైడ్ టీచర్లతోనే విద్యా బోధన జరుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల ప్రత్యేక అధికారి కే నవీన్ బాబు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు వెల్కమ్ డే మండల అధికారులచే నిర్వహించారు. విద్యార్థులకు మండల అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. మండల విద్యాశాఖ అధికారి డి జయరాజ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందజేయడంతోపాటు చిన్నారులకు విద్యతోపాటు ఆరోగ్యం మానసిక దృఢత్వం ఉండేలా తీసుకుంటుందన్నారు. మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం ద్వారా 245 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందారన్నారు. బడిబాటతో తల్లిదండ్రుల్లో గల అపోహలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మారుతున్న విద్యా పద్ధతులకు అనుకూలంగా 50 మందికి పైగా విద్యార్థులుంటే కంప్యూటర్ టీచర్ ఏర్పాటు ఏఐ టెక్నాలజీ పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని కొత్త



తండా గంగారం తండాల గ్రామాలలో నూతనంగా పాఠశాలలు ఏర్పాటు చేశామని కొత్త తండాలో ప్రస్తుతం నలుగురు విద్యార్థులు ప్రవేశాలు పొందాలని వారం రోజుల్లో 30 మంది విద్యార్థులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ పాఠశాలలు దీటుగా పనిచేస్తున్నాయని పదో తరగతి లో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచే విధంగా కృషి చేయాలని నాణ్యమైన విద్యతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విద్యా బోధన , ఏ ఎక్సెల్ కంప్యూటర్ విద్య బోధన, ఉచిత ఏకరూప దుస్తులు ,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం, అందజేస్తుందని తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్య తీసుకోవాలని సూచించారు. సింగరేణి మండలంలో పదవ తరగతి ఫలితాలపై పాస్ పర్సంటేజ్ చూసి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు ను స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు , మండల అభివృద్ధి అధికారి సురేందర్ అభినందించారు. ఎంపీడీవో జి సురేందర్ మాట్లాడుతూ మండల అధికారులు ప్రతి శుక్రవారం అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలను సందర్శిస్తారని తెలిపారు విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం మౌలిక సదుపాయాలు కల్పించే అంశాలను పరిశీలిస్తామన్నారు. అదేవిధంగా సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు మాట్లాడుతూ సింగరేణి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరికి కూడా టై బెల్టులు కావాలని ఒక సూచన చేశారు. ఆ సూచనకు స్పందించిన కారేపల్లికి చెందిన అడ్వకేట్ నజీర్ భాష పదివేల రూపాయలు వ్యాపారవేత్త సురేంద్రమోనియార్ 5000 మేదరి టోనీ 5000 రూపాయలు, విద్యార్థులకు టై , బెల్టులు కొనటానికి ఎంఈఓ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. శ్యాం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండం రమేష్ పాఠశాల సిబ్బంది, ఐకెపి ఎపిఎం వెంకటేశ్వర్లు ఐకెపి సీసీలు సొందు మియా, చైతన్య , మహిళా సంఘ సభ్యురాలు, ప్రజా ప్రతినిధులు మేధరి టోనీ, సురేంద్ర మనియార్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మైనార్టీ సెల్ నాయకులు తాజుద్దీన్, సిపిఎం ప్రధాన కార్యదర్శి కే.నరేంద్ర , నాయకులు రవి, మత్రు, స్ట్రాంగ్ టీచర్ లక్ష్మణ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోతిలాల్, సీఆర్పీలు విజయ్ రాము తదితరులు




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## గ్రామసభలలో భూ సమస్యలకు దరఖాస్తు చేసుకోండి.

*.కారేపల్లి, జూన్ 12, ప్రభాతవార్త*



స్తింగరేణి మండల పరిధిలోని గ్రామాలలో నిర్వహించు భూ భారతి గ్రామసభలలో భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకొని స వ ం స్య ల స ం పరిష్కరించుకోవాలని ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లిలో గురువారం నిర్వహించిన భూభారతి గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ పాసు పుస్తకంలో ఉన్న సర్వే నంబర్లలో సవరణ, పాసుపుస్తకం లో సర్వేనెంబర్ లేకున్నా,వారసత్వం, భాగం పంపకాలు,సాదా బై నామ కొనుగోలు, పట్టాదారు వివరాలు,పట్టా హక్కుల గురించి లేదా ఇతరులపై ఎలాంటి సందేహాలు ఉన్న వాటిని ఈ సదస్సులో నివృత్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయదారులు మండల పరిధిలో జరిగే భూభారతి సదస్సు ను రైతులు ఉపయోగించుకొని తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.దరఖాస్తుదారులు అందుబాటులో లేనియెడల వారి దరఖాస్తులను మండల కేంద్రంలో ఈనెల 18వ తారీకు లోపు అధికారులకు అందజేయాలని తెలిపారు.రైతులు ఏమైనా భూ సమస్యలు ఉంటే పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఎన్ నరసింహారావు, రెవిన్యూ సిబ్బంది వేణుగోపాల్, వెంకటేష్, కవిత, చాందిమియా, వెంకటి గ్రామపంచాయతీ కార్యదర్శి కే. అనుష, గ్రామపంచాయతీ సిబ్బంది భాష, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలో రికార్డులు సక్రమంగా ఉండాలి



*కారేపల్లి జూన్ 12 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న రికార్డులు సక్రమంగా ఉండాలని వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యం పై దృష్టి సారించాలని మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని బాజ మల్లయ్య గూడెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని గురువారం సందర్శించి పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ పంచాయతీల రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని ఆలోచించారు. గ్రామాల్లో సీజన్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతినిత్యం పంచాయతీ సిబ్బంది రహదారులను శుభ్రం చేయటం చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారులపై వ్యవసాయ పరికరాలు ఉంచకూడదని పశువులను కట్టి వేయడం చేయవద్దని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం ఉండాలని మూడు నెలల్లో ఇల్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగేందర్ పంచాయతీ కార్యదర్శి . కొండపల్లి అనిల్ కుమార్ గ్రామ పెద్దలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పోలంపల్లి తండాలో ముత్యాలమ్మ బోనాలు



*కారేపల్లి జూన్ 12 ప్రభాతవార్త*

సింగరేణి మండలం పోలంపల్లి తండా గ్రామంలో గురువారం భారీ సంఖ్యలో మహిళలు గ్రామ దేవత ముత్యాలమ్మకు బోనాలను సమర్పించారు .తెలంగాణలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండగల్లో బోనాలు వేడుక ఒకటి. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలను (బోనాలను) తల మీద పెట్టుకుని ఊరేగింపుగా వచ్చారు. డీజే విన్యాసాలతో ఊరేగింపులు ఎంతో సందడిగా సాగాయి.గ్రామస్తులు తమ కుటుంబాల శ్రేయస్సు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## తొలితరం కమ్యూనిస్ట్ నాయకుడు వెంకయ్య మృతి..

*కొణిజర్ల జూన్ 12 ప్రభాత వార్త:*

మండల పరిధిలోని సీంగరాయపాలెం గ్రామానికి చెందిన సిపిఎం తొలితరం కమ్యూనిస్ట్ సీనియర్ నాయకుడు వెంకయ్య ఆనారోగ్యంతో గురువారం సాయంత్రం మ్రుతిచెందారు.వెంకయ్య గ్రామంలో పార్టీ అభివృద్ధి కి నిరంతరం కృషి చేసాడు. ఎన్నిఅటుపోట్లు ఎదురైన ధైర్యంగా ఎదుర్కొని తుదిశ్వాస విడిచే వరకు ఎర్రజెండా వీడలేదు.వెంకయ్య ముగ్గురు కుమారులు కూడా పార్టీ లోనే కొనసాగుతూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.2013 గోపవరం సొసైటీ కి జరిగిన ఎన్నికల్లో గ్రామ శాఖ సురభి వెంకయ్యకి సొసైటీ డైరెక్టర్ గా ఆవకాశం ఇచ్చి గౌరవించింది. సొసైటీ డైరెక్టర్ గా పనిచేసిన ఐదు సంవత్సరాల కాలంలో వయస్సు పైబడిన రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాడని పలువురు కొనియాడారు. . వెంకయ్య మ్రుతదేహంపై పార్టీ జెండా కప్పి పూలమాల వేసి పార్టీసభ్యులు బొంతు రాంబాబు తాళ్లపల్లి క్రిష్ణ చెరుకుమల్లి కుటుంబరావు, చింతనిప్పు చలపతిరావు లు నివాళులర్పించారు. వెంకయ్య కి భార్య ముగ్గురు కూమారులు కుమార్తెలు ఉన్నారు.ఈకార్యక్రమంలో షేక్ అఫ్జల్ గ్రామ శాఖ కార్యదర్శి మిద్దె రామారావు రోషన్ బేగ్ ఖాసీంబేగ్ పామర్తి నాగయ్య యరమాల మాధవరెడ్డి కాటయ్య అనుమోలు వెంకటేశ్వర్లు సురభి బజార్ రఘుపతి రాచబంటి రామయ్య వడ్లమూడి మధు బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు సురభి వెంకయ్య మ్రుతదేహనికి నివాళులర్పించారు.

## రాజ్యా తండాలో ఘనంగా బోనాల జాతర



*..కొణిజర్ల జూన్ 12 ప్రభాత వార్త:*

మండలం రాజ్య తండా గ్రామంలో శ్రీ కోదండ రామాలయం బొడ్రాయి ముత్యాలమ్మ తల్లి దేవాలయం ప్రతిష్ట మూడవ వార్షికోత్స వం సందర్భంగా గ్రామస్తులు బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామాలయం బొడ్రాయి ముత్యాలమ్మ గుడి వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ ఉత్స వ కమిటీ చైర్మన్ భూక్య తులస్య, సర్దార్ మూడు సిద్దు ఆధ్వర్యంలో బోనాల జాతర ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద భక్తులు బోనాలు సమర్పించి మేకపోతులు కోళ్ల బలిచ్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానికులు గుగులోతు, రమణ ,గుగులోతు కోకియా ,మాలోత్ శ్రీను, గుగులోతు బాలు , బాసు మూడ్ సురేష్ , బానోత్ సాయిబాబా ,బానోత్ సత్యనారాయణ ,మూడ్ వినోద్, బానోతు నాగేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

*కామేపల్లి,జూన్ 12 ప్రభాత వార్త:*

ర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ అన్నారు. రుక్కి తండ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బానోత్ మైనా,లకావత్ సరోజ జాటోత్ సరోజ ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ లోమల్లి బాబు యాదవ్ అనంతరం మాట్లా డుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన లోటు బడ్జెట్తో ఉన్నప్పటికీ వారు ఇచ్చిన పథకాలను కూడ కొనసాగించ డంతోపాటు ,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేయటం చాలా గొప్ప విషయమని, పథకాల అమలు కొద్దిగా లేటు అవుతుందేమో కానీ, తప్ప కుండా పూర్తిస్థాయిలో మంజూరు అవుతాయని, ఎంపీడీవో రవీందర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఎంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేస్తూ ఉంటే దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.ప్రభాకర్ రెడ్డి, ఏఈ నగేష్, టీ. నరేందర్, ఎండి ఫజల్, ు భూ క్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, బీమా, లాకావత్ రాములు, గుగులో తు రవి,కురసం రాధమ్మ,చల్ల రాజు, పాల్గొన్నారు.

## వేంసూరులో పాఠశాల పునః ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి






వేంసూర్, జూన్ 12, ప్రభాతవార్త:

వేంసూరు గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం రోజు 202526 విద్యా సంవత్సరం పాఠశాల పునః ప్రారంభం కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.దేశ చరిత్ర లోనే ఎన్నడూ,ఎప్పుడు లేని విధంగా పాఠశాల ప్రారంభం రోజే ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని,విద్యార్థుల కు స్కూల్ యూనిఫామ్ లు,పాఠ్య పుస్తకాలు ఒకేసారి అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆమె తెలిపారు.తెలంగాణ ర్నాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు,ప్రభుత్వ కాలేజీ లకు,విద్య కు,మధ్యాహ్న భోజనం కు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.ఖమ్మం జిల్లా లోనే సత్తుపల్లి నియోజకవర్గం లో 10 వ తరగతి లో 98 ఉత్తీర్ణత మరియు ఉత్తమ ప్రతిభ అందించిన ఘనత మన నియోజకవర్గం కు తీసుకువచ్చిన సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలిపారు.అనంతరం వేంసూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజ్నన ను పరిశీలించి,మిడ్ డే మీల్స్ కార్మికులతో మాట్లాడారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ.ఆనంద్ బాబు,ఎంఈఓ చలంచర్ల.వెంకటేశ్వరరావు,ఎమ్మార్వో మాణిక్యరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బికె.నరసింహారావు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, రాంబాబు, రమాదేవి, కిషోర్, పుష్ప, జాని, మిడ్ డే మీల్ వర్కర్ ఆదంబి, రంజాన్ బి,వెంకటమ్మ, పాఠశాలల చిన్నారులు వారి తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు ఫైజుద్దీన్, పుచ్చకాయల సోమిరెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జలగం వెంగళరావు వర్ధంతి

పెనుబల్లి, జూన్ 12, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు 27వ వర్ధంతిని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. విఎం బంజర్ రింగ్ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద జలగం వెంగళరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జలగం అభిమానులు జలగం వెంగళరావుకి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆరవ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించారని కొనియాడారు. సాదరణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి జిల్లా పరిషత్ అధ్యక్షులుగా, మంత్రిగా రాష్ట్రానికి సేవలందించి రాజకీయ అనుభవంతో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారని, కేంద్ర పరిశ్రమల మంత్రిగా దేశానికి సేవలు అందించారని తెలిపారు. అంతటి మహోన్నత వ్యక్తి ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలానికి చెందిన వ్యక్తిగా మనందరికీ గర్వకారణమని అన్నారు. జలగం వెంగళరావు



విగ్రహం వియ్యం బంజర్ సెంటర్లో ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గూడూరు మాధవరెడ్డి, షేక్ కరిముల్లా, మేకతొట్టి కాంతయ్య, మాలోతు రాధాకృష్ణ, ఈడ కమలాకర్, వంగ దామోదర్, వంగ గిరిజాపతి, వేముల నరసింహారావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ వెంకటేశ్వరరావు, గోదా చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఇంటి కళ నెరవేర్చిన ఇందిరమ్మ ప్రభుత్వం..

### - ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపనలో ఎమ్మెల్యే

సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త :

పది సంవత్సరాల నుంచి పేదవాడు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న కళ నేడు ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని 18 19 23 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ళకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా నేడు ఇందిరమ్మ ఇల్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదవాడికిఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు ఇచ్చి నిర్మిస్తున్న ఏకైక ప్రభుత్వం అనిఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు ఇంజనీరింగ్ అధికారులు ఇచ్చిన మార్కింగ్ ప్రకారమే నిర్మించుకోవాలని ఏమాత్రం నిబంధనలు అతిక్రమించి నిర్మిస్తే ప్రభుత్వం అందించే డబ్బులు రావని ఎమ్మెల్యే అన్నారు. గత పది ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న పేదవాడు సొంత ఇంటి గూడు కల కాంగ్రెస్ ప్రభుత్వంలోని నెరవేరుతుందని ప్రతి పేదవాడు గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగరాలి.. ఎమ్మెల్యే ఏఐసీసీ పిలుపుమేరకు సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 18 19 23 వార్డులలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ దిమ్మెలు వద్ద జై బాపు,జై భీమ్, జై సం విధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమయిదయానంద ఎగరవేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు తోడునీడగా ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామపంచాయతీల్లో మూడు రంగుల జెండా ఎగరాలని పార్టీ నాయకులను కార్యకర్తలను ప్రజలను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు పింగళి శామ్యూల్ తోట సుజలా రాణి మందపాటి పద్మావతి జ్యోతి రవీందర్ రెడ్డి, కమల్ పాషా, మానుకోట ప్రసాదు దూదిపాల రాంబాబు పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.



## షిరిడి ఆలయంలో మంత్రి తుమ్మల సతీమణి పూజలు...

సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త :

సత్తుపల్లి పట్టణ శివారు జేవిఆర్ పార్క్ ఎదురుగా ఏం చేసివున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సతీమణి భ్రమరాంబ గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కార్యదర్శి మొరిశెట్టి సాంబశివరావు ఆమెను సాదరంగా ఆహ్వానించి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించారు.






## చిన్న మల్లెల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

వేంసూర్, జూన్ 12, ప్రభాతవార్త:



వేంసూరు మండలం లోని చిన్న మల్లెల గ్రామం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా పేద ప్రజలకు అందించిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం లో బాగం గా గ్రామానికి చెందిన తన్నీరు నాగేశ్వరావు,తన్నీరు దుర్గయ్య ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావటం తో గురువారం రోజు వారి గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని ప్రారంభించిన,సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ర్నాష్ట్ర లో ఇందిరమ్మ ఇల్లు అందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్యులు బట్టి,తుమ్మల,పొంగులేటి కి మరియు రాష్ట్ర మంత్రివర్యులకు సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు తరుపున ఎమ్మెల్యే ధన్యవాదములు తెలియజేశారు.ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన లు మరియు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లు చేస్తూ ఉంటే,ప్రజలు కుటుంబాల్లో చెప్పలేని ఆనందం చూస్తూ వున్నాము అని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలతో,శంకుస్థాపన లతో పట్టణాల్లో,గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ.ఆనంద్ బాబు,ప్రభుత్వ అధికారులు వేంసూరు తహసీల్దార్ మాణిక్యరావు,ఎంపీడీఓ రాజారాం,వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, ఫైజుద్దీన్, చిన్న మల్లెల గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు రాము, రమేష్, వెంకటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం సొసైటీ పర్సన్ ఇన్చార్జిగా ఈశ్వరి నియామకం...

సత్తుపల్లి జూన్ 12 ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలం కిష్టారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా ఉన్న మామిళ్ళపల్లి కృష్ణయ్య ఇటీవల మృతి చెందారు. ఈయన స్థానంలో సొసైటీ ఉపాధ్యక్షురాలుగా కొనసాగుతున్న తాటి ఈశ్వరి నీ జిల్లా కోపరేటివ్ అధికారి గంగాధరరావు ఆదేశాల మేరకు సొసైటీ పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో గురువారం సొసైటీ పర్సన్ ఇన్చార్జిగా తాటి ఈశ్వరి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గ సభ్యులు నరుకుల్లా అప్పారావు, బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి పరిమి దుర్గాప్రసాద్, పత్తిపాటి బిక్షపతి, కొవ్వూరపు కుమారి, చింతల లక్ష్మీనారాయణ, జేష్ట లోకేశ్వరరావు, జువాది అప్పారావు, మోదుగు పుల్లారావు, సొసైటీ సీఈఓ వినయ్ తదితరులు హాజరయ్యారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సద్వినియోగం చేసుకోండి

**- ఏడీఏ సరిత, ఏవో వాణి**

**కూసుమంచి, జూన్ 12 (ప్రభాతవార్త) :**

కూసుమంచి రైతు వేదిక నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అనే కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా, వ్యవసాయ శాఖ, ఖమ్మం జిల్లా వారి సహకారంతో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే రవి కుమార్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా డా. వీ. చైతన్య, ఉద్యాన శాస్త్రవేత్త సాగు నీటిని ఆదా చేయండి భావితరాలకు అందించండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై వివరించారు. పీ ఎస్ ఎమ్ ఫణిశ్రీ వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త పంట మార్పిడిని పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి రసీదులను భద్రపరచండి కష్టకాలం లో నష్ట పరిహారాన్ని పొందండి అనే అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైతు సంఘము నాయకులు నల్లమల వెంకటేశ్వర్ రావు, సేంద్రియ విధానం లో సాగు చేయడం వల్ల కలిగే లాభాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖ అధికారి అపర్ణ మాట్లాడుతూ రైతులకు పామ్ ఆయిల్ సాగుపై, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం, సబ్సిడీ గురించి వివరించారు. రైతులు కూరగాయల పంటల సాగు వైపు మొగ్గు చూపాలని ఉద్యానశాఖ అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో పాలేరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) సరిత రైతులు పచ్చిరొట్ట విత్తనాలు వేసుకోవాలని, సేంద్రియ కార్బనం



పెరిగే విధంగా యాజమాన్య పద్ధతులు పాటించలి అని, విత్తనాలు కొనేటప్పుడు పాటించ వలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతుశిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి భాస్కర్ రావు మేలైన విత్తనాల ఎంపిక ఏ సమయం లో విత్తాలి అను అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో భారతీయ వరి పరిశోధనా సంస్థ, హైదరాబాద్ నుండి విచ్చేసిన డా. పద్మావతి వరి లో చీడ పీడల యాజమాన్యం గురించి వివరించారు. అంతేకాకుండా కేవీకే గడ్డిపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేష్ వరిలో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు శరత్, వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు సౌమ్య, కుమారి ప్రియాంక, రవికుమార్, రవీందర్, సాయిరాం, నవీన్, సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని వారి సందేహాలను శాస్త్రవేత్తలతో నివృత్తి చేసుకున్నారు.

# విపత్తు నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దార్, ఎస్డీఆర్ఎఫ్ ఎస్సై జే.సురేష్**

**కూసుమంచి, జూన్ 12 (ప్రభాతవార్త) :**

విపత్తు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండి, దానినినుంచి ప్రాణాలు కాపాడుకోవాలని తహసీల్దార్ రవికుమార్, ఎస్డీఆర్ఎఫ్ ఎస్సై జే సురేష్ అన్నారు. గురువారం కూసుమంచి మండల ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ముందుగా నాయకన్ గూడెం గ్రామంలో పాలేరు రిజర్వాయర్ పరిసరాలను వారు ఎస్డీఆర్ఎఫ్ సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం పాలేరు రిజర్వాయర్ కు అనుకోని విధంగా వరద వచ్చిందని, ఆ సమయంలో ప్రాణనష్టం, పశునష్టం జరిగిందని తెలిపారు. అలాంటి అత్యవసర పరిస్థితులలో ప్రజలు వారంతట వారే ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో పలు సూచనలు చేశారు. అందుకోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ముందస్తు ప్రణాళికతో ఈసారి విపత్తు నిర్వహణ టీంను పాలేరు పంపించి, ఏరియాపై అవగాహన కలిగి ఉండే విధంగా పర్యటన సాగిందన్నారు. అనంతరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ అనుకోకుండా వరదలు సంభవించినప్పుడు ప్రాణాలు కాపాడుకోవడానికి ఎలాంటి మార్గాలు అనుసరించాలో అవగాహన కలిగించారు. స్థానికులకు వరదలు వచ్చే ఏరియాపై అవగాహన ఉంటుందని, వారంతా ప్రాణనష్టం కలగకుండా సిబ్బందికి సహకరించి ప్రమాదంలో ఉన్నవారిని కాపాడేందుకు సహకరించాలని కోరారు. ఇప్పటినుంచి మూడు నెలలపాటు నెలకు రెండుసార్లు అంతకంటే ఎక్కువ సార్లు పర్యటించి ప్రజలను



చైతన్యపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎస్సై సురేష్, కూసుమంచి మండల పీహెచ్సీ వైద్యాధికారి సాయికుమార్, సూపర్ వైజర్ కిరణ్ కుమార్, ఎంపీవో రాంచందర్ రావు, పంచాయతీ రాజ్ ఏఈ, ఇరిగేషన్ ఏఈ శేఖర్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సీహెచ్ శ్రీవాత్సవ్, కరుణాకర్, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



# పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 ః**

ఈ నెల 27న పుణ్యక్షేత్రాలకు మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటుచేసినట్లు డిపోమేనేజర్ శ్యాంసుందర్ గురువారం తెలిపారు. ఈ నెల 27న మణుగూరు నుంచి ఉదయం 6గంటలకు బయల్దేరి మరుసటిరోజు తెల్లవారుజామున 2గంటలకు బస్సులు తిరిగి మణుగూరు చేరుకుంటాయని తెలిపారు. ఈ పుణ్యక్షేత్రాల్లో మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనరసిహస్వామి ఆలయం అక్కడి నుంచి బోగతా జలపాతం, అక్కడి నుంచి మేడారం శ్రీసమ్మక్క-సారలమ్మల దర్శనం చేసుకొని అక్కడి నుంచి రామప్ప ఆలయం, వేయిస్తంభాల గుడి, భద్రకాళీ ఆలయాన్ని దర్శించుకొని తిరిగి మణుగూరు చేరుకుంటుందన్నారు. ఒకే రోజు 5ఆలయాలను దర్శింకొని రావచ్చని, డీలక్స్ సర్వీసులో పెద్దలకు రూ.1000, చిన్నలకు రూ.500 మాత్రమే చార్జీ ఉంటుందన్నారు. అదేవిధంగా మరో సూపర్లగ్జరీ సర్వీసు 27న రాత్రి 11గంటలకు బయల్దేరి అన్నవరం సత్యనారాయణ స్వామి, అక్కడి నుంచి ద్రాక్షారామం, వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం, ద్వారకా తిరుమలకు వెళ్లి 28 తెల్లవారుజామున 1గంటలకు మణుగూరుకు చేరుకుంటుందన్నారు. పెద్దలకు రూ.1400, పిల్లలకు రూ.700చార్జీ ఉంటుందని మణుగూరు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9959225963, 7382858121, 6305335304 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# పేదలకు అండగా ఎర్రజెండా

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 12 ః**



పేదవర్గాలకు అండగా ఎర్రజెండా నిలుస్తుందని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం విజయనగరం, బెస్తగూడెం, గొల్లకొత్తూరు గ్రామాల్లో నిర్వహించిన సీపీఐ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. అధికారంలో ఉన్నాలేకున్నా ప్రజల పక్షాన సీపీఐ నిలబడి వారి హక్కుల కోసం పోరాటాలు చేస్తుందన్నారు. వంద సంవత్సరాల చరిత్రకలిగిన సీపీఐ పేదవర్గాలకు అండగా ఉంటుందన్నారు. ఈ నెల 26న మణుగూరు కిన్నెరా కళ్యాణమండపంలో జరగనున్న మండల, పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, ఎడారి రమేష్, పాయం కామరాజు, లక్ష్మయ్య, రమేష్, వెంకటయ్య, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ

**కూసుమంచి, జూన్ 12 (ప్రభాతవార్త) :**



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహకారం ఉంటుందని, పాఠశాల బలోపేతమే లక్ష్యంగా పని చేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిలాల్, పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య హామి ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని జీళ్ళచెరువు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరిలాల్ తో కలిసి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం కార్పోరేట్ స్థాయిలో విద్యను అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. బడులను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, నాయకులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణం నిబంధనలకు లోబడి ఉండాలి

**- ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**

**- పంచాయతీ కార్యదర్శులకు అవగాహన**

**కూసుమంచి, జూన్ 12 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలం ధర్మతండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మండలంలోని పంచాయితీ కార్యదర్శులందరికీ గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇళ్ల ప్రారంభ దశ నుండి చివరి దశ వరకు సంబంధించిన సాంకేతిక వివరములు, కొలతలు, పేమెంట్ వివరములకు సంబంధించి అవగాహన సదస్సు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రవి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రొసీడింగు కాపీలు అందిన లబ్ధిదారులు వెంటనే సంబంధిత పంచాయతీ కార్యదర్శికి వివరములు అందించి ఇంటినిర్మాణ పని ప్రారంభించవలసిందిగా కోరారు. ఇంటి నిర్మాణమును 400 చదరపు అడుగుల నుండి 600 చదరపు అడుగుల మధ్యలో మాత్రమే నిర్మించాలని సూచించారు. ఇంటి నిర్మాణం ప్రారంభించే సమయంలో సంబంధిత లబ్ధిదారులు వారి బ్యాంకు ఖాతా వివరములను సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. ఇంటి నిర్మాణంలో కొత్తగా మార్కింగ్ ఇచ్చి నిర్మించాలని కోరారు. వీటితోపాటు ఉపాధి హామీ పనులకు సంబంధించి ఉపాధి హామీ సిబ్బందికి సాంకేతిక విషయములపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి , ఏపీఓ అప్పారావు, ఈసీ కరుణ, హౌసింగ్ ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# ఇంత నిరక్ష్యమా..



**పొంచి ఉన్న పెను ప్రమాదం**

**నేలపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు**

**పట్టించుకోని అధికారులు**

**నీరు పడని బోరుబావికి నాలుగు లక్షలు నిధులు మంజూరు చేసిన అధికారులు**

**రోజులు గడుస్తున్నా నీళ్లు రావట్లేదని గ్రామస్తులు ఆరోపణలు**

చంద్రుగొండ ప్రభాతవార్త

చంద్రుగొండ మండలం రేపల్లె వాడ గ్రామపంచాయతీ లో గత కొన్ని రోజుల నుండి నీళ్ల రావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆ గ్రామంలో గత కొన్ని ఎడ్ల నుండి నీటి ఎద్దడి ని దృష్టిలో ఉంచుకొని ఆ గ్రామంలో ఓ రైతు బోరుబావి నుండి గ్రామంలోకి నీటిని అందిస్తున్న విషయము తెలిసిందే నీటి ఎద్దడిని అరికట్టే అందుకు అధికారులు నాయకులు నడుం బిగించి రేపల్లె వాడ గ్రామపంచాయతీ లో శ్రీరాంపురం ఎస్సీ కాలనీ లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సొరవతో గత కొన్ని నెలల క్రితం ఎస్ ఎఫ్ డి ప్రభుత్వ నిధులు 4 లక్షల వ్యయంతో ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు బోరుబావిని అదే గ్రామానికి చెందిన కొందరికి బోర్ వేయించేందుకు అప్పచెప్పారు సుమారు 200 నుండి 300 లోపు అడుగుల బోరుబావి తవ్విన అంగుళం నుండి అంగుళంన్నర నీరు మాత్రమే పడటంతో గుత్తేదారుడుకి గుబులు పుట్టింది తను పెట్టిన పెట్టుబడిని రాబట్టుకునే అందుకు ఎక్కడో అర.. కిలోమీటర్ దూరంలో ఉన్న త్రీఫేస్ విద్యుత్ వైర్లను నిత్యం ప్రజలు తిరిగే దారి వెంట కర్రల కు కట్టి బోరు



మోటారుకు విద్యుత్ వైర్లు అమిర్చిబోరు మోటర్ ప్రారంభించగా తక్కువ నీరు రావడంతో చుట్టుప్రక్కల ప్రజలకు డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటిని అందించే అందుకు పైప్ లైన్ అమిర్చినట్లు సమాచారం ఇది ఇలా ఉంటే బోరుబావికి అమర్చిన త్రీఫేస్ విద్యుత్ వైర్ల ప్యానల్ బోర్డ్ చుట్టూ ప్రమాదకరంగా అమర్చినారు. ఆదమరిసి అటువైపు ఎవరన్నా వెళ్తే అంతే సంగతులు ఆదివారం అర్ధరాత్రి గాలి దుమారానికి వందల మీటర్ల విద్యుత్ వైర్లన్నీ నేలపై వేలాడుతున్నాయి చుట్టుప్రక్కల ప్రజలు భయభ్రాంతులకు గురై అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోకపోవడంతో ప్రభాత వార్తకు సమాచారం ఇచ్చారు అక్కడికి వెళ్లి పరిశీలించగా బోరు బావి వద్ద నుండి కను... చూపు మేర చూసిన విద్యుత్ త్రీఫేస్ వైర్లన్నీ నేలపై నే పడి ఉన్నాయి అటువైపు పశువులు గాని మనసులు గాని చూడక వెళ్లి వైర్లపై కాళ్లు పెడితే ప్రాణాలు గాలిలో కలవాల్సిందే అసలే గత రెండు నెలల నుండి మండలంలో ఎక్కడ చూసినా పశువులు విద్యుత్ ఘాతకానికి గురై పదుల సంఖ్యలో ప్రాణాలు వదిలిన ఘటనలో ఉన్నాయి అధికారుల అలసత్వం మో లేక విద్యుత్ అధికారుల నిరక్ష ్యమ్మో తెలియదు కానీ జరగకూడన ది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు నీళ్ల సంగతి దేవుడెరుగు కానీ అసలు ప్రాణాలకే ముప్పు వచ్చిందన్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు అన్నీ ఉన్న అల్లుడు నోట్లో సని అన్నట్లుగా ఇండ్లకు వెనకాల మిషన్ భగీరథ ట్యాంకు ఉంది ఇండ్ల ముందు బోరు బావి ఉన్నా కూడా నీళ్లు మాత్రం రావు నీళ్ల కోసం కొన్ని రోజుల నుండి అధికారులకు చెప్పిన పట్టించుకోక పోవడంతో ప్రభాత ప్రతినిధికి సమాచారం ఇచ్చామన్నారు ఇదే విషయంపై సంబంధిత అధికారులనుప్రభాత వార్త ఆరా తీయగా అధికారులు మాటలంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది అధికారికంగా విద్యుత్ వైర్లకు అనుమతి లేదు అన్నారు అనధికారికంగా విద్యుత్ వైర్లు అమీర్చారు అన్నారు అధికారికంగా అమర్చాలి అంటే మరో 10 లక్షలు పైగా ఖర్చు వస్తుందని చెప్పుకొస్తున్నారు అసలే సరిగా నీళ్లు పడని బోరుబావికి నాలుగు లక్షల ప్రభుత్వ నిధులు ను దుర్వినియోగం అయినాయి అనుకుంటే మరో 10 లక్షలు రూపాయలు ఖర్చు చేస్తే పర్మినెంట్ గా విద్యుత్ వైర్లు అమరుస్తారు అన్న అధికారులు మాటలు వింటే చారానాకు బారాన ఖర్చు అన్నట్లుగా అధికారుల పనితీరు ఉందని గ్రామస్తులు చెప్పుకొస్తున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రేపల్లెవాడ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన బోరుబావి కీ అమర్చి విద్యుత్ వైర్ల ప్రమాదం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పాఠశాల ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ**

**పాఠశాలకు ఆకర్షణీయమైన బొమ్మలతో వాల్ పెయింట్ వేయించాలి**

**ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన కలెక్టర్**

ఖమ్మం విద్యా విభాగం జూన్ 12, ప్రభాతవార్త

ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ లో మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. పిల్లలు బాగా చదువుకోవాలని పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు పిల్లలు సాయంత్రం పూట కొంత సమయం చదువుకోవాలని, కొంత సమయం ఆడుకోవాలని అన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. బాల్యంలో చదువు, ఆటలు, ఆరోగ్యం చాలా కీలకమని అన్నారు. ఇంటి భోజనంతో మంచి ఆరోగ్యం వస్తుందని, బయటి ఫుడ్ తినవద్దని అన్నారు. పిల్లలు



తమ లక్ష్యాలను ఒక పుస్తకంలో రాసుకొని ప్రతి రోజూ గుర్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. వేసవి సెలవులు అనంతరం సంతోషంగా పండుగ వాతావ ంణంలో పాఠశాలలను ప్రారంభించుకోవడం జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. ప్రతి వర్గానికి చెందిన పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జిల్లాలో మూతపడిన పాఠశాలలను పునః ప్రారంభిస్తున్నామని, పాఠశాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పిల్లవాడిలో మంచి టాలెంట్ ఉంటుందని, దానిని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ పాఠశాలల్లో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేలా పకడ్బందీగా కృషి చేస్తున్నామని అన్నారు. పాఠశాలలో ఏఐ టూల్స్ వినియోగించుకొని నాణ్యమైన ఆంగ్ల విద్య అందిస్తున్నామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. గతంలో వైరా మండలం నారపనేనిపల్లిలో ఒకే విద్యార్థిని ఉన్న పాఠశాలలో 20 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని, అక్కడ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించామని అన్నారు. ఉపాధ్యాయులు చాలా నిబద్ధతతో పని చేస్తున్నారని, సమన్వయం చేసుకుంటూ పక్కాగా విద్యార్థులకు బోధన అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వంట గది, పిల్లల రూంను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పూర్వ ప్రాథమిక పాఠశాల క్రింద అంగన్వాడీ పని చేయాలని, పిల్లలకు ఆట వస్తువులతో చిన్న, చిన్న పాఠాలు సిలబస్ ప్రకారం బోధించాలని అన్నారు. పిల్లల ఎదుగుదల నిరంతరం మానిటరింగ్ చేయాలని, పిల్లలకు రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బి. పురంధర్, రఘునాథపాలెం మండల తహసిల్దారు ఎస్. శ్వేత, ఎంపిడిఓ అశోక్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి, గ్రామ కార్యదర్శి వై. రాంబాబు, ఐసిడిఎస్. సూపర్వైజర్ జి. వెంకటలక్ష్మి ్ర, అంగన్వాడి టీచర్ జి. విజయ కుమారి, అంగన్వాడి హెల్పర్ బి. శ్రావణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్

భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364

# అందరూ చదవాలి అందరూ ఎదగాలి

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

కామేపల్లి, జూన్ 12 ప్రభాత వార్త: కామేపల్లి మండలం టేకులతండా లో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను వేసవి సెలవుల అనంతరం గురువారం పునఃప్రారంభించా రు. ఈ సందర్భంగా పీటీమ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆకస్మికంగా హాజరైన ఐటిడిఏ ఖమ్మం ఏసి ఎంఓ లాకావత్ రాములు, ఎస్ సి ఆర్ పి బాల విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రభుత్వం సర్కార్ పాఠశాల లో విద్యార్థుల కోసం చేపడు తున్న కార్యక్రమాలను గురించి వివరిస్తూ శిక్షులైన



బోధన అను భవం కలిగిన ఉపాధ్యాయ బృందం ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని ఉచిత యూనిఫాం, ఉచిత బుక్స్, ఉచిత నోట్ బుక్స్, షూస్, స్లిప్పర్స్, వాటర్, బాటిల్స్ వాటర్, ప్రూఫ్ బ్యాట్స్, చక్కటి మధ్యాహ్న భోజన పథకం లాంటి పథకాలను అందరూ ఉపయోగించుకొని పిల్లలకు బంగారు భవిష్యత్తు ను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ప్రతి మారుమూల గ్రామంలో ప్రతి విద్యార్థికి విద్య అందాలని అందరూ చదవాలి అందరూ ఎదగాలని ఆకాంక్షి ంచారు. 100 శాతం ఎన్రోల్మెంట్ జరగాలని, బడి మానిన పిల్లలు బడికి వెళ్ళని పిల్లలు ఎక్కడ ఉండకూడదని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు తేజావత్ వీరన్న, రాజా, ఎస్. కిషన్, చైర్మన్ బుజ్జి, అంగన్వా డీ టీచర్లు, డ్వాక్రా మహిళలు, మాజీ సర్పంచ్ మాన్సి ంగ్, విద్యార్థుల తల్లిదండ్రులు శంకర్, ప్రమీల, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు పెంచడం కోసం కృషిచేయండి

## ఉపాధ్యాయులకు తహశీల్దార్ సురేష్‌కుమార్ పిలుపు

*తల్లాడ, జూన్ 12, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పేద పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా ప్రమాణాలు పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని తల్లాడ తహశీల్దార్ వంకాయల సురేష్‌కుమార్ కోరారు. గురువారం అంజనాపురం పాఠశాలలో తనిఖీ చేసిన అనంతరం మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో విద్యాశాఖ అధికారుల కంటే జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్దుల సంక్షేమం కోసం చేయిస్తున్న కృషిని కొనియాడుతూ విద్యాశాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధనా తీరు,



సమయపాలన, మధ్యాహ్న భోజన అమలుతీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా పనిచేయాల్సి న అవసరం ఉందని గుర్తు చేశారు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలని నిర్విరామంగా శ్రమిస్తున్నారని విద్యార్థులు కూడా తల్లిదండ్రుల ఆశయాల కోసం కష్టపడి చదివి, ప్రయోజకులు కావాలని కోరారు. ప్రస్తుతం పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, వాటికి తగ్గట్టు తల్లిదండ్రులు కూడా ప్రైవేట్ పాఠశాలలపై మోజు తగ్గించి, ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్స హించడం ద్వారా పాఠశాలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఎం. భాస్కర్, ఎఎస్ఓ మధు, హెచ్ఎం. కొమ్మినేని ప్రభాకర్‌రావు, కొమ్మినేని విద్యాసాగర్, కేతినేని చలపతి, బండారుపల్లి రాము, కేతినేని చలమయ్య, పులి కృష్ణయ్య పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*తల్లాడ, జూన్ 12, ప్రభాతవార్త*

భూ భారతి సదస్సు లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం కేశవాపురం, అంజనాపురం గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సు లో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా పేరుకుపోయిన సమస్యలకు భూ భారతి సదస్సు లు వేదిక కావాల్సి న పరిస్థితి నెలకొందని, తమ సమస్యలను దరఖాస్తుల ద్వారా మీ దగ్గర ఉన్న సమాచారంతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ధరణి స్థానంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో



ఇంఛార్జి డిటి స్టాలిన్, ఎఎస్ఓ మధు, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, సిబ్బంది కోలా వెంకటేశ్వరరావు, షేక్ మీర్జా షరీఫ్, షేక్ రహీమ్, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి

*హుజూర్ నగర్ రూరల్, జూన్12, ప్రభాతవార్త:*

తెలంగాణా లోని జానపద కళాకారుల సమస్యలు పరిష్కరించి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు జానపద సకల కళల పరిరక్షణ జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ దేశ్ పాండే అన్నారు. గురువారం హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ ఆదివరాహ లక్ష్మీ ృనరసింహస్వామి దేవాలయంలో ఉమ్మడి నల్లగొండ ,ఖమ్మం ,వరంగల్ భూపాలపల్లి జిల్లా ల కళాకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పేద వృద్ధ కళాకారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి కళాకారుల పెన్షన్ మంజూరు అయ్యి పెన్షన్ రాని వారందరూ ఆయనకు మెమరాండం అందజేశారు ఈ సందర్భంగా మురళీధర్ దేశ్ పాండే మాట్లాడుతూ పెన్షన్ రాని కళాకారుల సమస్యను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కళాకారుల సమస్యను పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో



కళాకారులు ఒరుగంటి కొమరయ్య, యరగాని రామస్వామి గౌడ్, మోర్తాల సీతారాంరెడ్డి, జగన్నాథరెడ్డి, చలినమ్మ, యరగాని గురవయ్య, టీ భిక్షం ,దొంతగాని సత్యనారాయణ, దొంత గాని వెంకటేశ్వర్లు, పూర్ణ, గోపాలం, ఈశ్వరమ్మ, బెజవాడ నాగమణి ,మీగడ అంజయ్య, హుస్సేన్

## కామేపల్లి లో ప్రారంభమైన ఏరువాక..



*కామేపల్లి, జూన్ 12 ప్రభాత వార్త:*

ఒకవైపు మృగశిర కార్తె ప్రారంభమైంది. మరో వైపు వాతావరణం చల్లబడింది. దీంతో ఏరువాక ప్రారంభమైం ది. ఈ ఏడాది భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భావి స్తున్న రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. తెల్లవారుజాము నుంచే రైతు లు వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. మెట్ట భూములను దుక్కులు దున్ని విత్తనాలు పెడుతున్నారు. అందులో భాగంగానే మండల కేంద్రమైన కామేపల్లి లో గురువారం క్షేత్రస్థాయిలో మండల వ్యవసా య అధికారి బి. తారా దేవి రైతులు, వ్యవసాయ కూలీల తో కలిసి పత్తి విత్తనాలను భూమిలో పెట్టారు. విత్తనాలు విత్తు విధానంలో అనుసరిం చాల్సి న పద్ధతులపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించడమే కాకుండా రైతులు, వ్యవసాయ కూలీలతో కలిసి విత్తనాలు విత్తు కార్యక్రమంలో పాల్గొన డం విశేషం. తొలుత వ్యవసా య శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాల్లో రైతులు నాణ్యమైన విత్తనాల ను ఎంచుకోవాలని, కొనుగోలు లో తగిన జాగ్రత్తలు పాటించా లని, నకిలీ విత్తనాలు కొనుగో లు చేసి నష్టపోవద్దని కోరుతూ ప్రచార కార్యక్రమం నిర్వహిం చారు. నకిలీ విత్తనాలు, అపరిచిత వ్యక్తుల పట్ల రైతన్నలు తస్మాత్ జాగ్రత్త అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, మాజీ సర్పంచ్ అజ్మీర రామదాసు నాయక్, రైతులు, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రౌన్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

### ...బంగారు పతాకాలు సాధించిన ఏడుగురు ఫార్మసీ విద్యార్థులు..

*కొణిజర్ల జూన్ 12 ప్రభాత వార్త:*





ఇటీవల కాకతీయ విశ్వ విద్యాలయం ప్రకటించిన ఖి ఔషదశాస్త్రంఖి (ఫార్మసి) వి బ. ా ㄱ ం న్ క ం సంబందించిన యం ఫార్మసీ, బి. ఫార్మసీ కోర్సు లలో బ్రౌన్స్ ఫార్మసీ కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు మొత్తంగా 7 బంగారు పతకాలను సాదించి ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారని తెలిపి,





2018 విద్యా సంవత్సరమునకు గాను యం. ఫార్మసీ కోర్సులో వేముల సిందు .2019 విద్యా సంవత్సరమునకు గాను బి.ఫార్మసీ కోర్సులో సముద్రాల రచన. 2021 విద్యా సంవత్సరమునకు గాను బి.ఫార్మసీ కోర్సులో మద్దజు. తేజస్వినీ ,కాటేపల్లి శివానిలు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్, కరస్పాండెంట్ పారుపల్లి విజయలక్ష్మి ృ లు విద్యార్థులను అభినందిస్తూ ఔషద శాస్త్రము నకు సంబందించిన సమగ్ర పరిజ్ఞానమును విద్యార్థులకు అందించేందుకు అవసరమైన అన్ని మోళిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బంగారు పతకాలను సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సి పల్ జగన్నాథ్, సిహెచ్ హనుమంతరావు , కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## రాజగోపాల్‌రెడ్డి అడుగుజాడల్లోనే మా ప్రయాణం

*గట్టుప్పల్,12జూన్, ప్రభాతవార్త:*

మునుగోడు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మా రాజకీయ ప్రయాణానికి మార్గదర్శి అని, ఆయన చూపిన దిశలోనే పయనిస్తామని గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రజలకోసం నిరంతరం అందుబాటులో ఉంఏ నాయకుడిగా నిరూపించుకున్నారని, ప్రజా సమస్యలపై ఆయన నిబద్ధతను తాము ఆదర్శంగా తీసుకుంటున్నామని రమేష్ తెలిపారు. పేదల గళాన్ని ప్రతినింధించే పార్టీగా కాంగ్రెస్ ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆయనకు మంత్రిపదవి ఇవ్వకపోతే ఇది మునుగోడు ప్రజలకు మరో అన్యాయం చేసినట్టే అని రమేష్ మరో కీలక వ్యాఖ్య చేశారు.